


# మనం

చిత్తూరు | తిరుపతి | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

4 పేజీలు

శుక్రవారం 20, సెప్టెంబరు 2024





## ఏడాదికి 15 శాతం వృద్ధి రేటు సాధనే లక్ష్యంగా

# స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రణాళిక

**2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎపి అభివృద్ధే లక్ష్యం**

**21 నుండి ప్రజల నుండి సూచనలు,సలహాలు,అభిప్రాయాల సేకరణ**

**అక్టోబరు 5వరకు మండల, మున్సిపల్, గ్రామస్థాయి అవగాహనా సదస్సులు**

**30 నాటికి మండల ప్రణాళికలు ఖరారు కావాలి**

**జిల్లా ప్రాధాన్య అంశాలు ఆధారంగా అక్టోబరు 15లోగా జిల్లా ప్రణాళికలు**

**నవంబరు 1న స్వర్ణాంధ్ర**

**2047 విజన్ ప్రణాళిక ఆవిష్కరణ**

**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నీరబ్ కుమార్ ప్రసాద్.**







అమరావతి,19 సెప్టెంబరు:కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్ 2047లో భాగంగా అభివద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్ గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దే లక్ష్యంతో స్వర్ణాంధ్ర ఏ2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించి నవంబరు 1వ తేదీన ఆవిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరుబ్ కుమార్ ప్రసాద్ వెల్లడించారు.స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ రూప కల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలక్టర్లు,వివిధ శాఖాధిపతులు,కార్యదర్శులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఏడాదికి 15శాతం వృద్ధి రేటు సాధనే లక్ష్యంగా స్వర్ణాధ్ర ఏ2047 విజన్ ప్రణాళికను రూపొందిస్తున్నట్టు తెలిపారు.2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిద్దడంతో పాటు 43 వేల డాలర్లకు పైగా తలసరి ఆదాయంతో కూడిన 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ గల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దే లక్ష్యంతో ఈవిజన్ డాక్యుమెంట్ ను రూపొందిస్తున్నట్టు సిఎస్ పేర్కొన్నారు.

ఎపి 974 కి.మీల పొడవుగల సుముద్రతీర ప్రాంతాన్ని కలిగి ఉందని ప్రస్తుతం ఉన్న పోర్టులతో పాటు కొత్తగా మూలపేట,గంగవరం,రామాయపట్నం,కృష్ణపట్నం పోర్టులు అందుబాటులోకి రానున్నాయని సిఎస్ చెప్పారు.పోర్టు ఆధారిత పరిశ్రమలు కూడా తీరప్రాంత జిల్లాల్లో ఏర్పాటవుతున్నాయని ఎగుమతి,దిగుమతులకు పెద్దఎత్తున అవకాశాలు కలుగ నున్నాయని చెప్పారు.వ్యవసాయంతో పాటు ఆక్వా రంగం కూడా పెద్దఎత్తున అభివృద్ధి చెందుతోందని కావున బ్లూ ఓషన్ ఎకానమీని దృష్టిలో ఉంచుకుని

3లో



**రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న నారా లోకేష్ కు ఘన స్వాగతం**




రేణిగుంట, తిరుపతి జిల్లా, ఆగస్ట్ 19: నేటి గురువారం రాత్రి 7.30 గం.లకు రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న గౌ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్,ఆర్టిజి, మానవ వనరుల శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కు ఘన స్వాగతం లభించింది. గౌ. మంత్రివర్యులకు తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాద రావు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, జిడి నెల్లూరు ఎమ్మెల్యే విఎం.థామస్, అదనపు ఎస్పీ నాగభూషణం రావు, ఆర్డీఓ రవి శంకర్ రెడ్డి, ఎస్ డి సి ప్రోటోకాల్ చంద్రశేఖర్, జిల్లా విద్యా శాఖ అధికారి శేఖర్ తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. అనంతరం కలెక్టర్ మంత్రి లోకేష్ కు సిఎం రిలీఫ్ ఫండ్ కు చెందిన రూ. 57,48,408 మెగా చెక్కును అందజేశారు. విమానాశ్రయం వెలుపల టీడీపీ కార్యకర్తలు, శ్రేణులు మంత్రికి ఘన స్వాగతం పలికారు.అనంతరం గౌ. మంత్రివర్యులు రోడ్డు మార్గాన చిత్తూరు జిల్లా పర్యటనకు బయల్దేరి వెళ్లారు, రోడ్డు మార్గంలో పెద్ద ఎత్తున ప్రజలు, అభిమానులు హర్ష ద్వానాలతో ఘన స్వాగతం పలికారు.

## పేదల ఆకలి తీర్చేందుకే అన్నా క్యాంటిన్లు: ఎమ్మెల్యే ఆరణి

**తక్కువ ధరలకే పేదలకు నాణ్యమైన భోజనం - కమిషనర్ మౌర్య**



తిరుపతి: పేదల ఆకలి తీర్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం అన్నక్యాంటీన్లను పునః ప్రారంభించామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. నగరంలోని స్విమ్స్ కూడలి, ఎంఆర్ పల్లి, ఈఎస్ఐ హాస్పిటల్ సమీపంలో ఏర్పాటు చేసిన నాలుగు అన్న క్యాంటిన్లను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎన్.మౌర్య, కార్పొరేటర్లు, తదితరులు గురువారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదు రూపాయలకే పేదలకు అన్నం పెట్టడం అనేది ఎంతో గొప్ప కార్యక్రమం అన్నారు. అన్న క్యాంటీన్లలో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం అందిస్తామని అన్నారు. పేదలకు, రోజు కూలీలకు, కార్మికులకు ఈ అన్న క్యాంటీన్లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. పేదల కడుపు నింపే అన్నక్యాంటీన్ లాంటి కార్యక్రమం మహోన్నతమైనది అన్నారు. పేదల సేవలో మరిన్ని మంచి కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టనుందని అన్నారు. ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చుతున్నామని అన్నారు.

కమిషనర్ మౌర్య మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన భోజనాన్ని ఐదు రూపాయలకే అందిస్తున్నామని అన్నారు. ఉదయం 250 మందికి టిఫిన్, 350 మందికి భోజనం, రాత్రి 200 మందికి భోజనం అందించనున్నామని అన్నారు. అక్షయపాత్ర ఫౌండేషన్ వారు ఆహార పదార్థాలు సరఫరా చేస్తున్నారని అన్నారు. వండిన రెండు గంటల్లోపే ప్రజలకు అందించడం జరుగుతుందని అన్నారు. నాణ్యతను కూడా పరిశీలిస్తున్నామని అన్నారు. తిరుపతికి యాత్రికులు ఎక్కువ మంది వస్తుంటారని, కాబట్టి మరిన్ని అన్న క్యాంటీన్ల ఏర్పాటు అవసరం కూడా ఉందన్నారు. వారం రోజులు పాటు నగరపాలక సంస్థ డి.ఈ లతో నాణ్యతను పరిశీలించునున్నామని అన్నారు. ప్రజలకు చక్కటి భోజనం అందించనున్నామని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్లు నరసింహ చారి, బస్వా గీత, రేవతి, నారాయణ, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మున్సిపల్ ఇంజనీర్ వెంకటరామిరెడ్డి, డిఇ లు సంజయ్ కుమార్ మహేష్, శ్రావణి, రాజు, రెవిన్యూ ఆఫీసర్లు సేతుమాధవ, కేవిఎల్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

## అవంతి లెదర్స్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిభిరం




వరదయ్యపాలెం, సెప్టెంబర్ 19, మనం న్యూస్,వరదయ్యపాలెం మండల ప్రజలకు విజ్ఞప్తికంటి చూపుతో ఇబ్బంది పడుతూదూర ప్రాంతాలకు వెళ్లి కంటి పరీక్షలు చేసుకోలేని వారికి శుభవార్త.వరదయ్యపాలెంలోని అవంతి లెదర్స్ లిమిటెడ్ ఈ ఆదివారం అనగా 22-09-2024 నాడు అవంతి కంపెనీ లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. కావున ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అవంతి లెదర్స్ యాజమాన్యం వారి అభ్యర్థన.అవంతి కంపెనీ వద్దకు వెళ్ళడానికి ఎవ్వరు ఇబ్బంది పడకుండా ఉచిత రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు.



## అనధికారికంగా ఇసుక అక్రమ రవాణా..

నాయుడుపేట, సెప్టెంబర్ 19, మనం న్యూస్: తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం వేముగుంట పాలెం స్వర్ణముఖి నది నుంచి పట్టపగలే అనధికారికంగా ఇసుక అక్రమ రవాణా కొనసాగిస్తున్నారు. చిట్టమూరు మండలం యాకసిరి గ్రామ రెవిన్యూ పరిధిలో నిర్మాణంలో ఉన్న రియల్ వెంచర్లకు ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వ నిబంధనలు ధిక్కరిస్తూ ఇసుక అక్రమ రవాణా కొనసాగిస్తుండటంపై ప్రజల అసహన వ్యక్తం చేస్తున్నారు. ఇదే తరహాలో కాలువ గట్టు, అన్నమేడు, తుమ్మూరు తదితర గ్రామాల నుంచి ఆయా గ్రామాల పరిధిలో రియల్ వ్యాపారులకు ఇసుకను ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా తరలిస్తున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక అక్రమ రవాణా కొనసాగుతుండడంపై సంబంధిత శాఖల అధికారులపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సామాన్య ప్రజలు ఇంటి నిర్మాణాలకు ఇసుకను తరలించుకుంటే నిబంధనల పేరిట అడ్డుకునే అధికారులు రియల్ వ్యాపారులు ఇసుకను తరలిస్తుంటే మాత్రం ప్రత్యక్ష సహకారం అందిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఏది ఏమైనప్పటికీ ఇసుక అక్రమ రవాణా నిలువరించడంలో సంబంధిత శాఖల అధికారులు విఫలమయ్యారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఇకనైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ఇసుకను అనధికారికంగా తరలిస్తున్న రియల్ వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ 2047 ను తయారు చేయాలి

**జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్**




నెల్లూరు, మనం న్యూస్ : స్వర్ణా%శీ%ద్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పన లో జిల్లాలోని వృద్ధి కారకాలను ( గ్రోత్ ఇంజన్లను) గుర్తించి జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్, 2047 ను అక్టోబర్ 15 లోపు తయారు చేయాలని వివిధ శాఖల జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశించారు.

స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ తయారీ పై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుండి వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆనంద్ వీక్షణ సమావేశంనకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణా%శీ%ద్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పన లో జిల్లాకు సంబంధించిన ముఖ్యమైన రామాయపట్నం పోర్టు, కృష్ణపట్నం పోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ తో పాటు అనుబంధ పరిశ్రమలు, టెంపుల్ టూరిజం మొదలైన వృద్ధి చోదకాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. పెద్ద ఎత్తున పారిశ్రామికీకరణ జరిగే పోర్టులు, విస్తారమైన తీరప్రాంతం సొంతమైన నెల్లూరు జిల్లాలో ఆక్వా పరిశ్రమలను డాక్యుమెంట్ లో చోటు కల్పించాలన్నారు. స్థిరమైన సముద్ర ఆధారిత ఆర్థిక వ్యవస్థ ద్వారా ఉద్యోగాలు సృష్టించటం తద్వారా ఉపాధి అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జిల్లాలోని పశ్చిమ ప్రాంతం హార్టికల్చర్ హబ్ గా మార్చేందుకు ఆయా వివరాలను డాక్యుమెంట్ లో పొందుపరచాలన్నారు. అదేవిధంగా వ్యవసాయంలో ఆధునిక యంత్రాల ఉపయోగం, సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయ వృద్ధి చేయడం తదితర కార్యకలాపాలు విజన్ డాక్యుమెంట్ లో చేర్చాలన్నారు. అన్ని శాఖల అధికారులు విధిగా నివేదికలు తయారు చేసి జిల్లా ప్రణాళిక అధికారి కి అందజేయాలన్నారు.

ఈ సమావేశమునకు జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, ముఖ్య ప్రణాళిక అధికారి రాజు, ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల సంతలో జూదగాళ్ళ జోరు...!





**జూదగాళ్ళ బెదిరింపుతో రైతన్నల బేజారు..!**

**పోలీసుల అండదండలతో జూదగాళ్ళలో హుషారు..!**

**జూదగాళ్ళ నుంచి కాపాడాలని రైతుల వేడుకోలు.**

చిల్లకూరు, సెప్టెంబర్ 19, మనం న్యూస్: ఆరుగాలాలు గొర్రెలను మేపుకొని సొమ్ము చేసుకునేందుకు సంతకు వచ్చిన రైతన్నలను జూదగాళ్ళ జూదంతో జోగుతున్న వైనం తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం వరగాలి క్రాస్ రోడ్ సమీపంలో చోటు చేసుకుంటుంది. చిల్లకూరు మండల కేంద్రానికి సమీపంలో వరగలి క్రాస్ రోడ్ నందు ప్రతి గురువారం రాత్రి గొర్రెలు, మేకలు సంతను నిర్వహిస్తారు. ఈ సంతలోకి ఇతర జిల్లాల నుంచి కూడా కొనుగోలుదారులు అమ్మకం దారులు వస్తుంటారు. గురువారం రాత్రి నుంచే చుట్టుపక్కల గ్రామాల పరిధిలోని రైతులు వారి వద్దనున్న మేకలను గొర్రెలను సంతలో విక్రయించుకునేందుకు తీసుకువస్తుంటారు. అయితే శుక్రవారం తెల్లవారుజాము నుంచి సంతకు వచ్చిన గొర్రెలు మేకలు క్రయవిక్రయాలు జరుగుతుంటాయి. ఈ క్రమంలో సంతకు వచ్చిన రైతులు వారి తెచ్చిన మేకలను, గొర్రెలను అమ్మకం చేసి ఆ సొమ్మును జూదంలో దుబారా చేసుకుంటున్నట్లు సమాచారం. సంత నిర్వహించే సమయంలో వివిధ రకాల జూదగాళ్లు సంత పరిసర ప్రాంతాల్లోనే జూదాన్ని నిర్వహిస్తున్నట్లు సమాచారం. సంతకు వచ్చిన రైతులు ఎక్కువ శాతం జూదగాళ్ళ మత్తులో వచ్చిన సొమ్మును దుబారా చేసుకుంటున్నారని అనేకమంది రైతుల ఆవేదన చెందుతున్నారు. సంత నిర్వాహక సమయంలో జూదగాళ్ల బెదిరింపుతో అనేకమంది అమాయక రైతులు నిర్బంధంగా జూదం ఆడేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. తద్వారా జూదగాళ్ళ బెదిరింపుతో రైతులు వచ్చిన సొమ్మును జూదంలో పోగొట్టుకుని ఖాళీ జేబులతో ఇళ్లకు వెళుతున్నట్లు సమాచారం. ఇంటిల్లి పాది కష్టపడి గొర్రెలను, మేకలను పెంచి పోషించి కుటుంబ యజమాని ద్వారా సంతలో విక్రయించేందుకు పంపితే ఆ యజమానులు అనేక శాతం జూదగాళ్ళ మత్తులో పడి ఇంటికి తీసుకెళ్లాల్సిన సొమ్మును జూదగాళ్లకు చెల్లించి వెళ్తున్నట్లు సమాచారం. జూదగాళ్లు సంతలో ఓ మాఫీగా తయారై అనేక మంది రైతులపై బెదిరింపులకు పాల్పడుతున్నట్లు సమాచారం. ఎవరైనా రైతులు జూదగాళ్ల బెదిరింపులు పట్ల పోలీసులను ఆశ్రయిస్తే పట్టించుకోరనే విమర్శలు ఉన్నాయి. తద్వారా అనేక మంది రైతులు చేసేది ఏమీ లేక జూదగాళ్ళ బెదిరింపులకు భయపడి కష్టపడ్డ సొమ్మును కాజేసుకుని ఇళ్లకు వెళ్తున్నారని అనేక మంది రైతులు ఆవేదన చెందుతున్నారు. సంతలో జూదం నిర్వహించే జూదగాళ్ళకు పోలీసుల అండదండలు పుష్కలంగా ఉన్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఒక నెలలో నాలుగు వారాలు ఈ ప్రాంతంలో సంత నిర్వహిస్తారు. ఈ క్రమంలో పోలీసులకు జూదగాళ్ళ నుంచి

5లో

## కావలి ఒకటవ పట్టణ ఎస్సైగా శేట్టిపల్లి సుమన్



కావలి, మనం న్యూస్, సెప్టెంబరు 19: కావలి ఒకటవ పట్టణ ఎస్ఐగా శెట్టిపల్లి సుమన్ గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో కావలి రూరల్, బోగోలు, దగదర్తి, కావలి రెండవ పట్టణం పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించి మంచి పేరు పొందిన పోలీస్ అధికారిగా మన్ననలు పొందారు. ఎస్ఐ సుమన్ కావలి ఒకటో పట్టణ ఎస్సైగా రావడం పై పలువురు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై సుమన్ మాట్లాడుతూ బాధ్యతాయుతంగా ప్రజలకు సేవలందించి శాంతిభద్రతలు కాపాడుతానని తెలిపారు. ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలని కోరారు.

# వేడుకగా శ్రీసిటీ-రాక్‌వర్త్ పరిశ్రమ 13వ వార్షికోత్సవం

**స్థానికులకు ఉద్యోగాలు, ఉద్యోగుల పిల్లల చదువుకు సాయం పట్ల శ్రీసిటీ ఎండీ హర్షం**

శ్రీసిటీ, సెప్టెంబర్ 19, 2024 : ఆఫీస్ ఫర్నిచర్ తయారీ అగ్రగామి సంస్థ రాక్‌వర్త్ సిస్టమ్స్ ఫర్నీచర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, గురువారం శ్రీసిటీలోని తన అత్యాధునిక పరిశ్రమ 13వ వార్షికోత్సవాన్ని వేడుకగా జరుపుకుంది. 2011 సెప్టెంబరు 19 న కంపెనీ స్థాపన జరిగి, దశాబ్దం పాటు కంపెనీ వృద్ధి, నాణ్యత, నిబద్ధతకు సాక్ష్యంగా ఈ కార్యక్రమం సాగింది. ఈ వేడుకలలో కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ %డ% సీఈఓ శైలేష్ కుమార్ సింగ్, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీరామ్ రాయన, ఇతర సిబ్బంది సమక్షంలో శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన, మొక్కలు నాటడం సహా అనేక కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా శైలేష్ కుమార్ మాట్లాడుతూ, తమ సిబ్బంది అంకితభావం, కస్టమర్ల నమ్మకం, శ్రీసిటీ పారిశ్రామిక కుటుంబం సహకారం రాక్‌వర్త్ విజయానికి మూల స్తంభాలుగా పేర్కొన్నారు. నూతన ఆవిష్కరణలు, నాణ్యత పట్ల రాక్‌వర్త్ నిబద్ధతను స్పష్టం చేసిన ఆయన, భవిష్యత్తులో దేశీయ, అంతర్జాతీయ కార్పొరేట్, ప్రభుత్వ కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా విభిన్నమైన ఫర్నిచర్ తయారీని కొనసాగిస్తామని చెప్పారు. రాక్‌వర్త్ తన 13వ వార్షిక దినోత్సవాన్ని జరుపుకోవడం శ్రీసిటీ కమ్యూనిటీకి గర్వకారణమంటూ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వ్యాఖ్యానించారు. నైపుణ్యం, కస్టమర్ సేవలో అద్భుత ప్రతిభతో ముందుకెళుతున్న రాక్‌వర్త్ సంస్థ, భారతదేశంలోను మరియు ప్రపంచవ్యాప్తంగా తనదైన ముద్రవేసిందన్నారు. రాబోయే రోజుల్లో భారతదేశ పారిశ్రామిక వృద్ధికి రాక్‌వర్త్ కీలక భాగస్వామ్యం అందిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఓ కుటుంబంలా చక్కని పని వాతావరణంతో పాటు ఉద్యోగుల్లో హెచ్‌ఆర్ స్థాయి నుంచి క్రింది స్థాయి వరకు 90 శాతం స్థానికులు ఉండడం పట్ల రాక్‌వర్త్ యాజమాన్యాన్ని అభినందించారు. ఉద్యోగుల కుటుంబీకుల సంక్షేమం కోసం కూడా యాజమాన్యం తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను ప్రశంసిస్తూ, ఇతర పరిశ్రమలు దీనిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. రాక్‌వర్త్ హెచ్‌ఆర్ మేనేజర్ రమేష్ ఉద్యోగుల తరుపున మాట్లాడుతూ స్థానికులకు ఉద్యోగాల్లో అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు మంచి స్నేహ పూర్వక పని వాతావరణం కల్పించినందుకు కంపెనీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వెనుకబడిన ప్రాంతంలో శ్రీసిటీని నెలకొల్పి ఈ ప్రాంత ఆర్థిక సామాజిక ప్రగతికి బాటలు వేసిన డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డికి తాము ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు.



**ఉద్యోగుల పిల్లలకు ప్రత్యేక విద్యా సాయం..**

ఈ వేడుకలో భాగంగా 18 మంది కంపెనీ ఉద్యోగుల పిల్లలకు విద్యా సాయం ధృవీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ మేరకు 20 వేల రూపాయల జీతం కంటే తక్కువ జీతం కలిగి వున్న ఉద్యోగుల పిల్లలకు సంబందించిన ప్రైవేట్ స్కూళ్ళు, కళాశాలల ఫీజు పూర్తిగా కంపెనీ చెల్లిస్తుంది. ఈ ఏడాది 18 మందికి ఈ సాయం అందించగా, వచ్చే విద్యా సంవత్సరంలో 100 మంది పిల్లలకు దీనిని వర్తింపజేయనున్నట్లు రాక్‌వర్త్ ఎండీ శైలేష్ కుమార్ సింగ్ ప్రకటించారు. అలాగే వార్షికోత్సవ వేడుకలలో కంపెనీలో దీర్ఘకాలం పనిచేసిన ఉద్యోగులకు, సాంస్కృతిక కళా ప్రదర్శనలలో ఉత్తమ ప్రతిభ చూపిన వారికి తగిన గుర్తింపుగా బహుమతులు అందచేశారు.

## నారా లోకేష్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లాకలెక్టర్

# సుమిత్ కుమార్,జెసి విద్యాదరి, పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్





సెప్టెంబర్ 19. మనం న్యూస్: చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజవర్గం, బంగారుపాలెం మండలం,పర్యటనలో భాగంగా,ఏపి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సెప్టెంబర్ 20వ తేదీ శుక్రవారం బంగారుపాళ్యం పర్యటన నేపధ్యంలో ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జెసి విద్యాధరి, పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం అధికారులు, నాయకులతో కలిసి బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు చేరుకున్న శాసనసభ్యులు మురళీమోహన్ ముందుగా దయాలసీస్ కేంద్రం వద్ద ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సలహాలు సూచనలు చేసారు. అనంతరం అక్కడి నుండి గురువారం రాత్రి మంత్రి నారా లోకేష్ బస చేయనున్న ఎస్.ఎల్.వి కళ్యాణ మండపం, ప్రజా క్షేత్రం సభ జరిగే యన్.కోటూరు గ్రామం వద్ద జరిగే ఏర్పాట్లపై చిత్తూరు ఎస్పీ మణికంత చందోల్ తో కలిసి ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించి పోలీసు బందోబస్తు వంటి ఏర్పాట్లపై చర్చించారు. ఎక్కడ ఎలాంటి లోటు లేకుండా ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ మాట్లాడుతూ దయాలసీస్ కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా గురవారం రాత్రి బంగారుపాళ్యంకు విచ్చేయనున్న మంత్రి ఎస్.ఎల్.వి కళ్యాణ మండపంకు చేరుకుని రాత్రి బస చేయనున్నారని తెలిపారు. అనంతరం శుక్రవారం ఉదయం 10 గంటలకు బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని దయాలసీస్ కేంద్రంను ప్రారంభిస్తారని, అనంతరం యన్.కోటూరు గ్రామం వద్ద జరిగే ప్రజా క్షేత్రం కార్యక్రమంకు హాజరవుతారని తెలియజేశారు.ఇందుకు కావాల్సిన ఏర్పాట్లను పూర్తి చేసామని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ తెలిపారు.

## స్వర్ణ ఆంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ మండల, మునిసిపల్, జిల్లా స్థాయి

# ప్రణాళికలు నిర్దేశిత గడువులోగా సిద్ధం కావాలి







జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

తిరుపతిటౌన్, సెప్టెంబర్19,మనం న్యూస్: స్వర్ణ ఆంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ ప్రణాళికలను మార్గదర్శకాల మేరకు ప్రతి శాఖ జాగ్రత్తగా చిత్తశుద్ధితో ఆచరణాత్మకంగా జాగ్రత్తగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు స్వర్ణ ఆంధ్ర ఏ 2047 ప్రణాళిక రూపొందించడంపై అమరావతి నుండి సంబంధిత కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లకు, హెచ్ ఓ డి లకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వర్చువల్ విధానంలో సమీక్షించి దిశా నిర్దేశం చేయగా తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీమతి నారపు రెడ్డి మౌర్య, డి ఆర్ ఓ పెంచల కిషోర్ సంబంధిత జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు.

ఈ సందర్భంగా విసి నందు సిఎస్ కు కలెక్టర్ వివరిస్తూ తిరుపతి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రాలు తిరుమల, శ్రీకాళహస్తి, పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని ప్రతి రోజూ సుమారు 75 వేల పైచిలుకు మంది తిరుమల, శ్రీకాళహస్తి లో 50 వేల మంది పర్యాటకులు జిల్లాను సందర్శిస్తుంటారని, జిల్లాలో ప్రముఖ స్టార్ హోటల్ లు ఉన్నాయని పర్యాటకులను కనీసం 2 నుండి మూడు రోజులు ఉండేలా వారు జిల్లాలోని పర్యాటక, పుణ్యక్షేత్రాలను, ఫారెస్ట్, బీచ్ లు సందర్శించేలా ఆకర్షించగలిగితే స్థానికంగా యువతకు ఉపాధి, రెవెన్యూ ఉత్పాదన ఉంటుందని ఆ దిశలో పర్యాటక శాఖ తదితర సంబంధిత శాఖల ద్వారా మైస్ టూరిజం ప్రమోషన్ చేయనున్నామని తెలిపారు. తిరుపతి జిల్లా పరిశ్రమలకు అన్ని విధాలా అనుకూలమైనదని, పలు పారిశ్రామిక వాడలు శ్రీసిటీ, సీబీఐసి, విసిఐసి ఉన్నాయని తెలుపుతూ వాటిపై ఎక్కువగా దృష్టి పెట్టి గ్రోత్ రేట్ పెరిగేలా ప్రణాళికలు రూపొందించనున్నామని తెలిపారు. మైస్ టూరిజం, పరిశ్రమల స్థాపన అంశాలు జిల్లాలో గ్రోత్ ఇంజిన్ లు అని తెలిపారు.

విసి అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర ఏ2047 సాధన కొరకు మునిసిపాలిటీ, మండల, జిల్లా స్థాయి ప్రణాళికలు తయారు కావాలని అందుకొరకు 100 రోజులు, వార్షిక, ఐదేళ్ళ ప్రణాళికలతో ప్రతి శాఖ నివేదిక రూపొందించాలని పేర్కొన్నారు. వ్యవసాయ అనుబంధ, పర్యాటక, పరిశ్రమల, విద్యా వైద్య తదితర శాఖలు స్వర్ణ ఆంధ్ర 2047 లక్ష్య సాధన పై దృష్టి పెట్టాలని తెలిపారు.

వికసిత భారత్ 2047 నేపథ్యంలో రాష్ట్రంలో స్వర్ణ ఆంధ్రా ఏ2047 లక్ష్య సాధన కోసం మండల స్థాయి ప్రణాళికలు సెప్టెంబరు 30 తేదీ నాటికి అందజేయాల్సి ఉంటుందన్నారు. అదే క్రమంలో జిల్లా స్థాయి లో సమీకృతం చేసి జిల్లా విజన్ డాక్యుమెంట్ నివేదిక అక్టోబర్ 15 లోగా అందజేయాల్సి ఉంటుందన్నారు. స్వర్ణ ఆంధ్ర ఏ2047 విజన్ డాక్యుమెంట్ పర్యవేక్షణ మరియు అమలు విధానంలో ఐదేళ్ళ దీర్ఘకాలిక వ్యూహం అమలు చేసేందుకు చొరవ చూపాలని ఆదేశించారు. నీతి ఆయోగ్ ఆమోదం,ముఖ్యమంత్రి గారి సూచనలు, సలహాలతో తుది రూపం దిద్దుకున్న స్వర్ణ ఆంధ్ర ఏ 2047 డాక్యుమెంట్ మేరకు రాష్ట్ర స్థాయిలో నవంబర్ ఒకటవ తేదీన ప్రారంభం కానున్నట్లు తెలిపారు. సదరు రూపొందించే జిల్లా యొక్క విజన్ డాక్యుమెంట్ ను ప్రజలలోకి తీసుకువెళ్లాలన్నారు. ప్రణాళికలో ప్రజల సూచనలు, సలహాలను స్వీకరించాలన్నారు. ప్రజా సంబంధమైన వార్షిక ప్రణాళిక ఉండాలని, ప్రజలు భాగస్వాములయ్యేందుకు క్యూ ఆర్ కోడ్ అందుబాటులోకి తెస్తామన్నారు. రైల్వే స్టేషన్, బస్టాండ్, ప్రభుత్వ కార్యాలయాలు, తదితర ముఖ్య సెంటర్లలో క్యూ ఆర్ కోడ్ ఉంచుతామన్నారు. క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయగానే ప్రజల అభిప్రాయాలను పొందుపరచవచ్చున్నారు.

ఆ క్రమంలో రానున్న ఐదేళ్ళ కాలంలో 2024-25 నుండి 2028-29 వరకూ అమలు చేయుచున్న కార్యక్రమాల పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. జిల్లాలోని ప్రతీ ఒక్క డిపార్ట్మెంట్ వికసిత భారత్ 2047 లక్ష్య సాధనలో నిర్ణాయక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో, పరిశ్రమలు, మానవ వనరులు, వైద్య విధానం, నైపుణ్య అభివృద్ధి లక్ష్యాల సాధన, తదితర అంశాల్లో ఆచరణ సాధ్యం అయ్యే విధంగా ప్రతిపాదనలు అందజేయాల్సి ఉంటుందన్నారు.

సదరు విజన్ డాక్యుమెంట్ తయారీకి సిపిఓ కో ఆర్డినేషన్ అధికారిగా ఉంటారని తెలిపారు. మండల, మునిసిపల్ విజన్ డాక్యుమెంట్ తయారితో, సంబంధిత శాఖల జిల్లా అధికారులు వారి శాఖకు సంబందించిన విజన్ డాక్యుమెంట్ ను మార్గదర్శకాల మేరకు ఆచరణాత్మకంగా తయారు చేయాలని సూచించారు. సిపిఓ కు అందే ప్రచార సామగ్రిని మండల మునిసిపల్ అధికారులు సూచించిన తేదీల్లో తీసుకెళ్ళి వారి ప్రాంతాల్లో ప్రదర్శించాలని అన్నారు. జిల్లా గ్రోత్ రేట్ ను విజన్ డాక్యుమెంట్ నందు పొందుపరచాల్సి ఉంటుందని తెలిపారు. సదరు విజన్ డాక్యుమెంట్ తయారు పర్యవేక్షణ కోర్ కమిటీ సిపిఓ, మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్, డిఆర్ఓ ఉంటారని, అలాగే సంబంధిత సెక్టార్ శాఖలకు నోడల్ అధికారులను నియమించడం జరిగిందని, అందులో వ్యవసాయ మరియు వ్యవసాయేతర అంశాలకు జిల్లా అగ్రికల్చర్ అధికారి, పరిశ్రమలకు సంబంధించి జిల్లా పరిశ్రమల శాఖ అధికారి, నిర్మాణ రంగం సంబంధించి జిల్లా ఆర్ అండ్ బి అధికారి, ఆరోగ్య సర్వీస్ సెక్టార్ కు డిఎంహెచ్ఓ, విద్యా సంబంధిత అంశాలకు జిల్లా విద్యాశాఖ అధికారి, సంక్షేమ శాఖలకు సంబంధించి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి, కార్పొరేషన్లు ఇతర శాఖలు పిడి డిఆర్డిఎ, పంచాయితీలకు జిల్లా పంచాయితీ అధికారిణి బాధ్యులుగా ఉంటారని తెలిపారు.

ఈ ప్రతిష్ఠాత్మకమైన ఈ విజన్ డాక్యుమెంట్ తయారీ ఎంతో బాధ్యతగా చేపట్టి పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వారాహి మహారథ యాత్రలో భాగస్వామ్యం అవ్వండి



తిరుపతి నగరం, సెప్టెంబరు 19, మనం న్యూస్: సమాజ శ్రేయస్సు కోసం, ప్రజా సుభిక్షం కాంక్షిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన పట్టణాలలో ఈనెల 22 నుంచి 28 వరకు వారం రోజులపాటు చేపడుతున్న శ్రీ వారాహి మహా రథయాత్రలో ప్రజలందరూ భాగస్వాములై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని శ్రీఆదివారాహి శక్తి టెంపుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు మబ్బు దేవ నారాయణరెడ్డి, వారాహి మాత ఆలయ నిర్వాహకులు మహారుద్ర స్వామి, తిరుపతి నగరపాలక సంస్థ రెవెన్యూ అధికారి కేఎల్ వర్మ ప్రజలనుద్దేశించి విజ్ఞప్తి చేసారు. తిరుపతిలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు శ్రీవారాహి మహారథ యాత్ర పోస్టర్లను, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మబ్బు దేవనారాయణ రెడ్డి, మహారుద్ర స్వామి, వర్మలు మాట్లాడుతూ శ్రీఆదివారహి శక్తి టెంపుల్ ట్రస్టు, త్రిశక్తి వారాహిపీఠం సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 22వ తారీఖున ఉదయం 8 గంటలకు తిరుపతి జీవకోనలోని జీవలింగేశ్వర స్వామి ఆలయం నుండి ఈ మహా రథయాత్ర ప్రారంభమవుతుందన్నారు. అక్కడ నుంచి నగర పురవీధులలో యాత్ర కొనసాగుతూ తిరుపతి ఇందిరా మైదానంకు చేరుకుంటుందని తెలిపారు. ఇందిరా మైదానంలో సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు శ్రీవారాహి మహా యాగము నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉచితంగా చేపట్టే ఈ యాగం అనంతరం భక్తులకు ప్రసాదాలు వితరణ, ఉచిత భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం తిరుపతి నుంచి నెల్లూరు,ఒంగోలు, విజయవాడ, రాజమండ్రి, కాకినాడ మీదుగా విశాఖపట్నం వరకు ఈ మహా రథయాత్ర కొనసాగుతుందన్నారు. యాత్ర కొనసాగే ప్రధాన పట్టణాలలో శ్రీవారాహి దేవి విశిష్టతను ప్రజలకు తెలియజేస్తూ మహా యాగాలు నిర్వహిస్తూ అందులో ప్రజలను మమేకం చేయడం జరుగుతుందన్నారు. మహా రథయాత్రతో పాటు పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా యాత్ర ప్రారంభం నుంచి చివరి వరకు దేవతా వృక్షాలు అయిన బిల్వ మారేడు, వేప, జమ్మి, రాగి, మర్రి చెట్లను ప్రజల చేత ఉచితంగా నాటించడంతోపాటు ఉచితంగా ప్రజలకు ఈ వృక్షాలను పంపిణీ చేస్తామన్నారు. అత్యంత ఆధ్యాత్మిక భావనతో చేపట్టే ఈ వారాహి మహారథయాత్రనులో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మహా యాగంలో పాల్గొనే దంపతులకు ఉచితంగా పాసులు ఇవ్వడం జరుగుతుందని, పాసులు ఉన్నవారే యాగంలో ప్రవేశం ఉంటుందని తెలిపారు.



## కూటమి మేనిఫెస్టోను పూర్తిగా నెరవేర్చాలి

**నవ సోషలిజం పార్టీ డిమాండ్**

ఎన్డీఏ కూటమి ప్రజలకు ప్రకటించిన.. మేనిఫెస్టోలోని హామీలన్నీ పూర్తిగా నెరవేర్చాలని.. నవ సోషలిజం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆనందం డిమాండ్ చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో గురువారం మీడియా ముందు ఆయన మాట్లాడుతూ.. విజయవాడ , బుడమేరు ప్రాంతాలలో వరద నివారణ చర్యలు సకాలంలో తీసుకొని.. బాధితులకు సహకారాన్ని అందించి.. రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించిన సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ నవ సోషలిజం రాష్ట్ర కార్యదర్శిగా పి . చంద్రబాబును , ఏపీ రాష్ట్ర మహిళా కార్యదర్శిగా పద్మావతిని , సంయుక్త కార్యదర్శిగా ధనలక్ష్మిని , తిరుపతి జిల్లా మహిళా అధ్యక్షురాలుగా మీనా కుమారిని , సత్యవేడు శాసనసభ నియోజకవర్గ అధ్యక్షులుగా చెంగల్ రాయుడు తదితరులకు బాధ్యతలు అప్పజెప్పామనీ ఈ సందర్భంగా మీడియాకు తెలియజేశారు.

## టిటిడి బ్యాంక్ ఎన్నికలలో పవన్ ను గెలిపించుకుందాం



తిరుమల తిరుపతి దేవస్థానం కో-ఆపరేటివ్ బ్యాంక్ ఎన్నికలలో ... వంకీ పురం పవన్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని .. బిసి విద్యార్థి విభాగం నాయకులు డాక్టర్ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో గురువారం మీడియా ముందు ఆయన మాట్లాడుతూ.. టిటిడి కళ్యాణకట్ట సంఘం లో ఏడు సంవత్సరాలు ప్రధాన కార్యదర్శి గా వంకీపురం పవన్ పని చేశారని.. కళ్యాణకట్ట ఉద్యోగులకు పవన్ చేసిన సేవలు విధితమేనన్నారు. టీటీడీ ఉద్యోగులలో దాదాపు 6 , 000 మంది టిటిడి కోపరేటివ్ బ్యాం కులో ఖాతాదారులుగా ఉన్నారన్నారు. వీరంతా పవన్ కు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ విలేకరుల సమావేశంలో బీసీ విద్యార్థి నాయకులు భరత్ కుమార్ , పవన్ కుమార్ , భాను ప్రకాష్ , ఉమాశంకర్ లతోపాటు వంకీపురం పవన్ కూడా పాల్గొన్నారు.

## వైసిపి పాలనలో టీటీడీ ని జగన్ దేవస్థానంగా మార్చారు

**బిజెపి భారీ విమర్శలు**



2019 నుండి 2024 వరకు తిరుమల తిరుపతి దేవస్థానాన్ని జగన్ దేవస్థానంగా మార్చేశారని.. బిజెపి నేతలు భాను ప్రకాష్ రెడ్డి , వరప్రసాద్ , పొనగంటి భాస్కర్ , మల్ల కుప్పం శేఖర్ తదితరులు విమర్శలు చేశారు. తిరుపతి ప్రెస్క్లబ్లో గురువారం మీడియా ముందు వీరు మాట్లాడుతూ.. ప్రపంచ ప్రసిద్ధి చెందిన టీటీడీ ని వైసిపి పాలనలో భ్రష్టు పట్టించారని దుయ్యబట్టారు. తాము ప్రశ్నిస్తే తమను మతతత్వ పార్టీ బిజెపి అని ప్రచారం చేస్తారన్నారు. టిటిడి పాలకమండలిలో 85 మందిని సభ్యులుగా వైసిపి పాలనలో నియమించారని.. దీనిపై తాము కోర్టుకెళ్లగా 52 మందిని న్యాయస్థానం సస్పెండ్ చేసిందని గతాన్ని గుర్తుచేస్తూ.. వైసిపి చేసిన తప్పులన్నీ ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్లో ఎండగట్టారు. అలాగే వైకాపా క్రిస్టియన్ భావాలు కలిగిన పార్టీ గనుక స్వామివారి ప్రసాదాలలో ... జంతువుల కొవ్వును నెయ్యిలో కల్తీ చేయడం వెనుక.. హిందువుల మనోభావాన్ని దెబ్బతీసేలా ఉందన్నారు. ఇలా ఫ్యాన్ పార్టీ వారు ఎన్నో పాపాలు చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వైసిపి భక్తుల మనోభావాల్ని దెబ్బ చేసింది

**తెలుగుదేశం పార్టీ విమర్శ**



ప్రసిద్ధిగాంచిన ఆధ్యాత్మిక క్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం లో జంతువుల కొవ్వును నెయ్యిలో కల్తీ చేసి .. లడ్డు ప్రసాదాలు తయారు చేసి భక్తుల మనోభావాన్ని దెబ్బతీసినట్లు వైసిపి వ్యవహరించిందని.. తెలుగుదేశం పార్టీ నేతలు నరసింహ యాదవ్ , శ్రీధర్ వర్మ , ఆర్సి మునికృష్ణ , చేజర్ల మనోహర్ ఆచారి తదితరులు విమర్శించారు. తిరుపతి ప్రెస్క్లబ్లో గురువారం మీడియా ముందు వీరు మాట్లాడుతూ.. వైకాపా పాలనలో నీతులు వల్లిస్తూ గోతులు తీసే పాలన చేశారన్నారు. స్వామి వారి ఖజానాను లూటీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా (యన్ డి ఏ) కూటమి ప్రభుత్వం పాలనను చేస్తున్నదని కొనియాడారు. ఇకనైనా వైసీపీ వారు ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు.

## ఆవులు నత్తం గేటు నూతనంగా ఏర్పడ్డ కాలనీ కి కరెంటు సౌకర్యం కల్పించాలి



కుప్పం సెప్టెంబర్ 19 మనం న్యూస్: కుప్పం మండలం సంబంధించిఆవులనత్తం గేటు పరిధిలో నూతనంగా ఏర్పడ్డ కాలనిలో కరెంటు సౌకర్యం కల్పించాలని కోరగా కుప్పం నియోజకవర్గ విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్, క్లస్టర్ ఇంచార్జి గోపనపల్లి రవి, యూనిట్ ఇంచార్జి లీలావెంకటేష్, టిడిపి సీనియర్ నాయకులు చలపతి, స్థానిక నాయకులు సామిడి, శివరాజ్, రెస్కో అధికారులతో ఆవులనత్తం గేటు పరిధిలోని కాలనీలో పర్యటించి, సమస్యను తెలుసుకొని, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, కుప్పం నియోజకవర్గం టిడిపి ఇంచార్జి పి ఎస్ మునిరత్నం, ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి మనోహర్, కుప్పం నియోజకవర్గ విస్తరణ విభాగ కమిటీ అధ్యక్షులు సురేష్ బాబు దృష్టికి తీసుకెళ్లి, వారి సహకారంతో విద్యుత్ సమస్య పరిష్కారంతో పాటు పెండింగ్ లో ఉన్న హౌసింగ్ బిల్లుల మంజూరుకు సైతం ప్రయత్నం చేస్తామని గ్రామస్థులకు తెలిపారు.

## అనారోగ్యముతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం

**ఆసుపత్రికి వెళ్లి అందించిన వైనం**



చౌడేపల్లి సెప్టెంబర్ 19 మనం న్యూస్: అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వ్యక్తికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ఆర్థిక సాయం చేశారు బాధిత కుటుంబం ఆసుపత్రిలో ఉండగా అక్కడికి వెళ్లి మరి రూ లక్ష ను అందించడం జరిగింది మండలంలోని గడ్డం వారి పల్లి పంచాయతీ పెద్దకంపల్లి గంగులప్ప కుమారుడు రవి తీవ్ర అనారోగ్యంతో తిరుపతిలోని నారాయణాద్రి ఆసుపత్రిలో చేర్పించారు వైద్యులు అతని వైద్య ఖర్చులు అధికం అవుతాయని తెలపడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందారు దీంతో గ్రామానికి చెందిన కోయి రవి నాయుడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు వెంటనే స్పందించిన ఆయన రూ లక్షను పోయి రవి నాయుడు ద్వారా తిరుపతిలో చికిత్స పొందుతున్న ఆసుపత్రికి వెళ్లి అందించారు కష్ట కాలంలో ఇంత పెద్ద మొత్తంలో ఆర్థిక సాయం చేసిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి కోయి రవి నాయుడు దాతలకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు

## షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం పూజలు



చౌడేపల్లి సెప్టెంబర్ 19 మనం న్యూస్: స్థానిక షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం విశేష పూజలు నిర్వహించారు ఆలయ ప్రధాన అర్చకుడు పృథ్వి నవీన్ ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయాన్నే అభిషేకము అలంకరణ నిర్వహించారు ఉదయం నుంచి సాయంత్రం వరకు కాగడ హారతి లతో ఆలయం షిరిడి సాయిబాబా నామస్మరణతో మారుమోగింది నిర్వాహకులు పవిత్ర తీర్థ ప్రసాదాలు అందించారు

## తండ్రి జ్ఞాపకార్థం అన్నదానం నిర్వహించిన: మురళి



రేణిగుంట సెప్టెంబర్ 19,2024: రేణిగుంట వాస్తవ్యులు అంకం నాగరాజు మూడవ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు తెలుగు నాడు మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మురళి విజయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో రేణిగుంట పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల కు గురువారం మధ్యాహ్నం సర్పంచ్ నగేషం చేతుల మీదుగా అన్నదానం చేసి తండ్రి జ్ఞాపకార్థం టిఫిన్ బాక్సులను అందించారు.కుటుంబ సభ్యులు రమణ, చేతన్ సాయి, సాయి సుమంత్,అజయ్ పాల్గొని వారి చేతుల మీదుగా భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు.ముందుగా సర్పంచ్ నగేషం మురళి దంపతులను శలవ తో సన్మానించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ మనకు కనిపించే దైవాలు తల్లిదండ్రులని అన్నారు.తన తండ్రి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఇలాంటి ఏదో ఒక సేవా కార్యక్రమం చేయాలని సంకల్పించామని అన్నారు.అందులో భాగంగా నిత్యం మనకు సేవ చేసే పారిశుద్ధ్య కార్మికులకు తన వంతు సహాయంగా టిఫిన్ బాక్స్ అందించి భోజనం పెట్టామని తెలిపారు. మునుముందు కూడా ఏదో ఒక సేవా కార్యక్రమం చేస్తామని తెలియజేశారు.

## క్రీడలలో దూసుకుపోతున్న ఆక్సో ఫోర్డ్ విద్యార్థులు



రేణిగుంట సెప్టెంబర్ 19,2024: ఎస్.జి.ఎఫ్ పరిధిలోని రేణిగుంట మండల స్థాయి క్రీడాకారులు ఎంపికలో ఆక్సోఫోర్డ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనిపించారు జూనియర్ అమ్మాయిల విభాగంలో ముగ్గురు,సీనియర్ విభాగంలో ముగ్గురు కబడి , వాలీబాల్ నందు మండల స్థాయి నుండి, నియోజకవర్గ స్థాయికి, ఎంపికయ్యారు అబ్బాయిల విభాగంలో ఒకరు సెలెక్ట్ అయ్యారు వీరిని పాఠశాల యాజమాన్యం గౌతమి మురళి అభినందించారు

## మెరుగైన వైద్య సేవలు అందించండి: డిపిఎమ్ఓ శ్రీనివాసరావు



చిన్నగొట్టిగల్లు సెప్టెంబర్ 19 మనం న్యూస్: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా టాస్క్ ఫోర్స్ సభ్యులు డి పి ఎం ఓ శ్రీనివాసరావు వైద్య సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఎర్ర వారిపాలెం, నెరబైలు, ఎల్లమంద, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు ఉస్తికాయల పెంట ఉప ఆరోగ్య కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎంతోమంది పేద మహిళలు పౌష్టిక ఆహారాన్ని తీసుకోకపోవడం వల్ల రక్తహీనత బారిన పడి ప్రసవ సమయంలో తమ ప్రాణాలను అర్ధాంతరంగా పోగొట్టుకుంటున్నారని ఆందోళనను వ్యక్తం చేశారు. రక్తహీనత బారిన పడకుండా పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకొనే విధంగా అవగాహన కల్పించాలని కోరారు. అనీమియాకు కారకాలైన నులిపురుగులను నాశనం చేయడానికి ఆల్బెండజోల్ వంటి మాత్రలను పంపిణీ చేయాలని సూచించారు. గర్భిణీ స్త్రీలకు తప్పనిసరిగా వైద్య పరీక్షలను నిర్వహించి తగు జాగ్రత్తలను, సూచనలను చేయాలన్నారు.డీపీవో ప్రకాష్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రు పాలు తప్పనిసరిగా పట్టించాలని చూచిస్తూ, తల్లిపాలకు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించే ఔషధ గుణాలను కలిగి ఉంటుందని తెలిపారు.గర్భిణీలను ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలల్లోనే కాన్పులు చేయించేలా చూడాలన్నారు.గ్రామీణ ప్రాంతాలల్లో ఉన్న ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించే దిశగా సిబ్బంది పనిచేయాలని ఆదేశించారు. అనంతరం రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ నాగేంద్ర కుమార్, సూపర్వైజర్ నరేష్ బాబు,ఎంపిహెచ్ఈ ఒ లు నరసింహ ప్రసాద్, మురళీధర్, సిహెచ్ఓ సరళ రమణమ్మ సూపర్వైజర్ గిరిజమ్మ ఎంఎల్ ఈపిహెచ్ లు, ఏఎన్ఎంలు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్వో రాజ్ కుమార్ మృతికి సంతాపం తెలిపిన జిల్లా ఆర్టిఐ అధ్యక్షులు జె సురేంద్రబాబు.



బంగారుపాళ్యం మనం న్యూస్ సెప్టెంబర్ 19: చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం టేకుమంద పంచాయతీ నందు వీఆర్వో గా పని చేయు రాజకుమార్ బుధవారం ఆరోగ్యం బాగోలేక చనిపోవడం జరిగింది. ఈయన వీఆర్వో మండల సంఘ అధ్యక్షులుగా పనిచేసేవారు. ఈయన సొంత గ్రామం తుంబకుప్పం.జిల్లా ఆర్టిఐ అధ్యక్షులు సురేంద్రబాబు మాట్లాడుతూ, రాజకుమార్ ప్రజల పట్ల ఎంతో మెలుకువుగా ఉండేవారు, తన వృత్తి పట్ల ఆయనకు ఎంతో గౌరవం ఉండేదని, ఈయన మృతికి గురువారం సంతాపం తెలిపారు.

## ఎమ్మెల్యే బొజ్జల చొరవతో మైనారిటీ కార్యకర్తకు మెరుగైన వైద్యం



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 19,మనం న్యూస్. తిరుపతి సిమ్స్ లో బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి వైద్యం పొందుతున్న తెలుగుదేశం పార్టీ ముస్లింమైనారిటీ కార్యకర్త హుమయూన్కు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సిమ్స్ డైరెక్టర్ కు ఫోన్ చేసి మెరుగైన వైద్యం అందించాలని వైద్యానికి సంబంధించిన ఖర్చులన్నీ. ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ ప్రాణదానం.కింద రావాలని వైద్యం సక్రమంగా అందే విధంగా సిమ్స్ డైరెక్టర్ గారికి ఆదేశాలు ఇచ్చారు. ఎమ్మెల్యే సూచన తో రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శి. షాకిర్ అలీ. పట్టణ మైనారిటీ అధ్యక్షులు. షఫీ. స్విమ్స్ డైరెక్టర్ తో మాట్లాడి .నీరోచీఫ్ .తో చర్చించి వాళ్ల కుటుంబానికి ధైర్యం చెప్పి హాస్పిటల్లో అన్ని సౌకర్యాలు వాళ్ళకి అందే విధంగా ఏర్పాటు చేశారు.

## ఏడాదికి 15 శాతం వృద్ధి రేటు సాధనే లక్ష్యంగా

# స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రణాళిక

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా ఐదేళ్ళ కాలానికి జిల్లా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని అన్నారు.అదే విధంగా ప్రభుత్వ ప్రాధాన్యాలైన జీరో పేదరికం,ఈజ్ ఆఫ్ లివింగ్,సామాజిక మౌలిక సదుపాయాల అభివృద్ధి,డెమోగ్రాఫిక్ మేనేజిమెంట్,డేటా సెంటర్,ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సు వంటి గ్రోత్ ఇంజన్లు వంటి జిల్లాలో ప్రాముఖ్యత కలిగిన ఉదాహరణకు అరకు కాఫీ వంటి జిల్లా ప్రాముఖ్యం కలిగిన అంశాలను దృష్టిలో ఉంచుకుని ఐదేళ్ళ విజన్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని జిల్లా కలక్టర్లకు స్పష్టం చేశారు.అదే విధంగా జిల్లా ప్రణాళిక ఆధారంగా చేసుకుని మండల స్థాయిలో ఐదేళ్ళ విజన్ కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని చెప్పారు. ముఖ్యంగా గ్లోబల్ హై వ్యాల్యూ అగ్రి అండ్ ప్రోసెసింగ్ పవర్ హౌస్,పరిశ్రమ ఆధారిత నైపుణ్య పెంపుదల విద్య,తూర్పు తీరంలో లాజిస్టిక్స్ కేంద్రంగా ఎదగడం,పారిశ్రామిక మరియు పునరుత్పాదకాలకు కేంద్రంగా ఎపిని తీర్చిదిద్దడం వంటి అంశాల ప్రాధన్యతతో స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించనున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ చెప్పారు.అలాగే అత్యున్నత నాణ్యత,నెక్ట్స్ జనరేషన్ స్వర్వీసెస్ హబ్ గాను,ప్రధాన పర్యాటక కేంద్రంగాను,వృద్ధి కేంద్రాలుగా మహా నగరాలు,సాంకేతికతతో కూడిన అందుబాటులో ఉండే వైద్యం,గౌరవ ప్రదమైన సురక్షిత,ఉత్పాదక జీవితం,వాతావరణం,మొదట ప్రాధాన్యతగా అభివృద్ధి విధానం,సుస్థిర ప్రభుత్వం,డిజిటల్ సుపరిపాలన,స్థిరమైన వృద్ధితో కూడిన ఆర్థిక వ్యవస్థ,ఆర్థిక విధానంతో కూడిన రాష్ట్రాన్ని తీర్చిదిద్దే లక్ష్యంతో స్వర్ణాంధ్ర ఏ2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించేందుకు ప్రజల నుండి సూచనలు,సలహాలు,స్పందనను తీసుకోవడం జరుగుతుందని సిఎస్ పేర్కొన్నారు.స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు సంబంధించి ప్రజలు వివిధ స్టేక్ హెూల్డర్ల నుండి సూచనలు,సహాలు,అభిప్రాయాలు,స్పందనను తెల్సుకునేందుకు క్యూఆర్ కోడ్ తో కూడిన ముసాయిదా డాక్యుమెంట్ ను ఈనెల 21 నుండి అక్టోబరు 5వరకు ఐటి విభాగం ద్వారా ప్రభుత్వ వెబ్ సైట్లో ప్రజలకు అందుబాటులో ఉంచడం జరుగుతుందని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ వెల్లడించారు.అనంతరం అక్టోబరు 5లోపు వివిధ వర్గాల నుండి అనగా లీడ్ డిస్ట్రిక్ మేనేజర్లు,ఇండస్ట్రియల్









చాంబర్ అసోసియేషన్లు,రైతులు సంఘాలు,ఆక్వా సంఘాలు తదితరుల నుండి ఫీడ్ బ్యాక్ ను తీసుకుంటామని సిఎస్ తెలిపారు.అదే విధంగా ఈనెల 21 నుండి అక్టోబరు 5లోగా స్వర్ణాంధ్ర ఏ 2047పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు మండల,మున్సిపల్,గ్రామ పంచాయితీ స్థాయిల్లో అవగాహనా సదస్సులను నిర్వహించడం జరుగుతుందని సిఎస్ వెల్లడించారు.అలాగే జిల్లా కలక్టర్ల స్థాయిలో రైతులు,ప్రముఖ వ్యక్తులు,వివిధ చాంబర్లు,ఇతర సంఘాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాన్నారు.అంతేగాక జిల్లా స్థాయిలో ఎంపి, ఎంఎల్ఏ,ఎంఎల్సి తదితర ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలని జిల్లా కలక్టర్లను సిఎస్ ఆదేశించారు.స్వర్ణాంధ్ర ఏ 2047పై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ఈనెల 21 నుండి అక్టోబరు 5వ తేదీల మధ్య వివిధ పాఠశాలల,కళాశాలల విద్యార్థిణీ విద్యార్థులకు వ్యాస రచన,వ్యకృత్వ తదితర పోటీలను నిర్వహించాలని జిల్లా కలక్టర్లకు సిఎస్ స్పష్టం చేశారు.

స్వర్ణాంధ్ర ఏ 2047లో భాగంగా ఈనెల 30 నాటికి మండల ప్రణాళికలను సిద్ధం చేయాల్సి ఉందని,అక్టోబరు 15 నాటికి జిల్లా విజన్ ప్రణాళికలను సిద్ధం చేయాల్సి ఉందని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ పేర్కొన్నారు.తదుపరి అక్టోబరు 16-20 మధ్య స్వర్ణాంధ్ర ఏ 2047 ముసాయిదా ప్రణాళికను నీతి ఆయోగ్ ఖరారు చేశాక అక్టోబరు చివరి వారంలో స్వర్ణాంధ్ర ఏ 2047 ముసాయిదాపై రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులకు ప్రెంజెంటేషన్ చేసి వారిచ్చే సూచనలు,సలహాలను పరిగణలోకి తీసుకున్నాక అక్టోబరు 28న స్వర్ణాంధ్ర ఏ 2047 డాక్యుమెంట్ ను ఖరారు చేసి నవంబరు 1వ తేదీన స్వర్ణాంధ్ర ఏ 2047ను లాంచనంగా ఆవిష్కరించడం జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ చెప్పారు.స్వర్ణాంధ్ర ఏ 2047 పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు గ్రామ వార్డు సచివాలయాలు,పిఆర్ అండ్ ఆర్డి,ఎంఏయుడి,పోలీస్,రెవెన్యూ,విద్యా శాఖల పరిధిలోని వారి మొబైల్ ఫోన్లకు వాట్స్ ప్ సందేశాలు పంపాలని సిఎస్ ఆదేశించారు.అలాగే ప్రణాళిక, సమాచార శాఖల ద్వారా పోస్టర్లు,హెూర్డింగ్లు,వీడియో డాక్యుమెంట్ల ప్రదర్శనతో పాటు వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృత అవగాహన కల్పించాలని చెప్పారు.అంతకు ముందు రాష్ట్ర ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్ స్వర్ణాంధ్ర ఏ 2047 ప్రణాళిక ఉద్దేశ్యాలను పవర్ పాయింట్ ద్వారా వివరించారు.విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్,ఉన్నత విద్యాశాఖ,ఐటిశాఖ కార్యదర్శి సౌరవ గౌర్ స్వర్ణాంధ్ర ఏ 2047 కు ఆయా శాఖల పరంగా తీసుకుంటున్న చర్యలను వివరించారు.పలువురు జిల్లా కలక్టర్లు వీడియో సమావేశంలో మాట్లాడుతూ వారి జిల్లాల్లో ప్రాధాన్యత ప్రముఖ్యత కలిగిన అంశాల ఆధారంగా ఐదేళ్ళ జిల్లా కార్యాచరణ ప్రణాళికల రూపకల్పనకు చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు.

ఇంకా ఈసమావేశంలో ఎంఎయుడి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్,సిడిఎంఏ హరినారాయణ,పంచాయితీరాజ్ శాఖ కమీషనర్ కృష్ణ తేజ,మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి సూర్యకుమారి,ఆశాఖ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి,ప్రణాళికాశాఖ జెఎస్ అనంత శంకర్ తదితర అధికారులు,వర్చువల్ గా వివిధ శాఖల కార్యదర్శులు,శాఖాధిపతులు పాల్గొన్నారు.

## జిల్లా లో వ్యవసాయ అనుబంధ ఆధారిత పరిశ్రమల అభివృద్ధి,

# ఇండస్ట్రియల్ క్లస్టర్ల అభివృద్ధికి ప్రణాళిక ల రూపకల్పన..

**స్వర్ణ ఆంధ్రా ఏ 2047 సాధన కోసం మండల స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయండి..**

చిత్తూరు సెప్టెంబర్ 19:చిత్తూరు జిల్లా లో వ్యవసాయ అనుబంధ ఆధారిత పరిశ్రమల అభివృద్ధి,ఇండస్ట్రియల్ క్లస్టర్ల అభివృద్ధి కి ప్రణాళికల రూపొందిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ వివరించారు.గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ అమరావతి నుండి జిల్లా కలెక్టరు లతో స్వర్ణ ఆంధ్రా ఏ 2047 కు సంబంధించి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా సచివాలయం నుండి వర్చువల్ విధానంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా లో వ్యవసాయ అనుబంధ ఆధారిత పరిశ్రమల అభివృద్ధి, ఇండస్ట్రియల్ క్లస్టర్ల అభివృద్ధి కి ప్రణాళికలను రూపొందిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కి వివరించారు. అనంతరం జిల్లా అధికారులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..రాష్ట్రంలో స్వర్ణ ఆంధ్రా ఏ2047 లక్ష్య సాధన కోసం మండల స్థాయి ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఇందుకోసం ఈనెల 23 సోమవారం నుండి మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించేలా చర్యలు చేపట్టి ఈనెల 30వ తేదీలోపు నివేదికను అంద జేయా లన్నారు.అదే క్రమంలో జిల్లా స్థాయి లో సమీకృతం చేసి నివేదిక ను అక్టోబర్ 15వ తేదీ లోపు సిద్ధం చేయాలన్నారు. స్వర్ణ ఆంధ్ర ఏ2047 విజన్ పర్యవేక్షణ మరియు అమలు విధానంలో ఐదేళ్ళ దీర్ఘకాలిక వ్యూహం అమలు చేసేందుకు చొరవ చూపాలని ఆదేశించారు. ఆమేరకు రాష్ట్ర స్థాయిలో నవంబర్ ఒకటవ తేదీన రాష్ట్ర స్థాయిలో ప్రారంభించ నున్నట్లు తెలిపారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రతి శాఖ వారి శాఖలో సాధించాల్సిన లక్ష్యాలను అందుకు మండల స్థాయిలో తీసుకోవలసిన అంశాలు తో కూడిన నివేదికను సిద్ధం చేయాలన్నారు. ఉదాహరణకు వ్యవసాయ అనుబంధ రంగాల కు సంబంధించి ప్రకృతి వ్యవసాయం పై అవగాహన పెంచడం,ఎఫ్ పి ఓ ల సమావేశాల నిర్వహణ మరియు ఉద్యానవన శాఖకు సంబంధించి బిందు తుంపర్ల సేద్యాల పరికరాల పంపిణీ, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు ఇలా ప్రతి శాఖలో లక్ష్యాల సాధన విషయంలో ఆచరణ సాధ్యం అయ్యే విధంగా ప్రతిపాదనలు అంద జేయాల్సి ఉంటుందన్నారు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పన, పరిశ్రమలకి అవసరమైన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళికల రూప కల్పన లో పూర్తిగానిమగ్నం కావాలన్నారుమండల స్థాయిలో ఈ సమావేశాల నిర్వహణ లో ప్రజా ప్రతినిధులను స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేయాలన్నారు. ఈసమావేశంలో పంచాయతీ రాజ్ ఆర్ %డ% బి ఎస్ ఈ లు చంద్రశేఖర్ రెడ్డి, ఉమా మహేశ్వర్ రెడ్డి,జడ్పీ సీఈఓ గ్లోరియా,సిపిఓ సాంబ శివారెడ్డి,హౌసింగ్ల డి ఆర్ డి ఏ,మెప్మా,పీడీలు పద్మనాభం,తులసి, రాధమ్మ ,వ్యవసాయ పశుసంవర్థక శాఖల జిల్లా అధికారులు మురళీకృష్ణ డాక్టర్ ప్రభాకర్,డిఇఓ దేవరాజు,డిపిఓ లక్ష్మి, బీసీ సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు రబ్బానీ భాష రాజ్యలక్ష్మి, బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీదేవి,చిత్తూరు మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# స్విమ్స్ లో తల్లిబిడ్డ ఎక్స్ ప్రెస్ సేవలు ప్రారంభం



శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) శ్రీ పద్మావతి హాస్పిటల్ గైనకాలజి విభాగం నందు 19.09.2024వ తేది గురువారం ఉదయం 11.30 గంటలకు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ వారి సహకారంతో గర్భవతుల సౌకర్యార్థమై రెండు తల్లిబిడ్డ ఎక్స్ ప్రెస్ లను స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా? ఆర్.వి. కుమార్ గారు మరియు తిరుపతి డిఎంహెచ్ఓ డా శ్రీహరి గార్లు జెండా ఊపి ప్రారంభించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ గారు తెలియజేశారు.స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. ఆర్.వి. కుమార్ గారు మాట్లాడుతూ.... స్విమ్స్ హాస్పిటల్ అభ్యర్ధన మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెండు తల్లిబిడ్డ ఎక్స్ ప్రెస్ లను అందించినట్లు తెలియజేశారు. ప్రత్యేక వాహనాల ద్వారా ఆసుపత్రులలో ప్రసవించే తల్లులకు (ఆసుపత్రి నుండి ఇంటికి) రవాణా సేవలను అందిస్తున్న విషయం విధితమే. హై రిస్క్ ప్రెగ్నెన్సీ ట్రాన్స్పోర్టు కోసం స్విమ్స్ ఇప్పుడు రిఫరల్ హాస్పిటల్ క్రిందకు రావడం జరిగిందని, తల్లిబిడ్డ ఎక్స్ ప్రెస్ స్విమ్స్ నందు 24%శ%7 పనిచేసే విధంగానూ, 102కు కాల్ సెంటర్ ద్వారా సమన్వయం చేయబడింది. అభ్యర్ధన చేసిన 30 నిమిషాలలోపు వాహనం ఏర్పాటు చేయబడుతుంది. ఈ సేవ సురక్షితమైన మరియు పరిశుద్ధమైన రవాణాను అందిస్తుంది. దీని ద్వారా ప్రసూతి మరణాల రేటు మరియు శిశు మరణాల రేటును తగ్గించవచ్చునన్నారు.తిరుపతి డిఎంహెచ్ఓ డా? శ్రీహరి గారు మాట్లాడుతూ... తిరుపతి జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, పి.హెచ్. సి సెంటర్లలో, ప్రభుత్వ హాస్పిటల్స్ మాదిరిగానే స్విమ్స్ శ్రీ పద్మావతి హాస్పిటల్ నందు కూడా ప్రతి కాన్పు ఉచితంగా చేయబడుతుందని, అలాగే ఎన్.టి.ఆర్. వైద్య సేవ ట్రస్టు ద్వారా సిజేరియన్, హై రిస్క్ ప్రెగ్నెన్సీ వారికి కూడా ఉచితంగా సేవలు అందించడం జరుగుతుంది. అందువలన అందరు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్? రామ్, ఆర్.ఎం.ఓ. కోటి రెడ్డి, గైనకాలజి విభాగపు వైద్యులు డా? మృదుల, డా. ప్రవళిక, డిప్యూటి డైరెక్టర్ (నర్సింగ్) శ్రీమతి ప్రభావతి, పి.ఆర్.ఓ. వి. రాజశేఖర్, ఎంఎస్ డబ్ల్యూ ప్రసాద్ హెడ్ నర్సులు, తల్లిబిడ్డ ఎక్స్ ప్రెస్ తిరుపతి జిల్లా కో-ఆర్డినేటర్ వి.సురేష్ కుమార్, మెటర్నటి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు

# ఎలాంటి అసౌకర్యంకుండా పటిష్టమైన ఏర్పాట్లు

**గరుడ సేవనాడు తిరుమలలో ట్రాఫిక్ రద్దీని నివారించడానికి ఆర్టీసీ రవాణా**

**బ్రహ్మోత్సవం ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించిన ఈవో**



తిరుమల,19సెప్టెంబర్,మనం న్యూస్: తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని టీటీడీ ఈవో జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుమలలో తగినంత పార్కింగ్ లేకపోవడంతో ట్రాఫిక్ ఇబ్బందులను నివారించడానికి, ముఖ్యంగా అక్టోబర్ 8న గరుడసేవ రోజున భారీగా వచ్చే భక్తుల రద్దీని దృష్ట్యా ఆర్టీసీ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు.

తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనం సమావేశ మందిరంలో గురువారం ఈవో జె శ్యామలరావు, జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు మరియు ఇతర శాఖలతో భద్రత మరియు రవాణా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించి సమీక్షా సమావేశం నిర్వహించారు.

ముఖ్యమైన అంశాలు: గత రెండేళ్లుగా తిరుమలలో వాహనాల రాకపోకలు పెరగడంతో వాహనాలకు పార్కింగ్ స్థలాల కొరత తీవ్రంగా ఉంది. తిరుమలలో ట్రాఫిక్ రద్దీని నివారించడానికి, గరుడ సేవ రోజున భక్తులను తిరుమలకు తరలించడానికి ఏపిఎస్ఆర్టీసీ తగిన సంఖ్యలో బస్సులను నడపాలి. అలిపిరి లింక్ బస్టాండ్, మున్సిపల్ గ్రౌండ్స్, వినాయక నగర్ క్వార్టర్స్లో ద్విచక్ర వాహనాలు, భారతీయ విద్యాభవన్ స్కూల్లో ప్రైవేట్ జీపులు, కార్లు సహా అన్ని నాలుగు చక్రాల వాహనాలు, ఎస్వీ జూ పక్కనే ఉన్న దేవలోక్లో ప్రైవేట్ బస్సుల కొరకు పార్కింగ్ ఏర్పాటు. అదేవిధంగా చిన్నారులు తప్పిపోకుండా చైల్డ్ ట్యాగింగ్, లగేజీ సెంటర్ను ప్రస్తుతం ఉన్న కామన్ కమాండ్ సెంటర్ పాయింట్ నుండి వార్షిక బ్రహ్మోత్సవాలు పూర్తయ్యే వరకు సేవా సదన్ 1 మరియు 2 ఎదురుగామార్చడం, అన్నప్రసాదం పంపిణీతో పాటు అన్నప్రసాదాన్ని గ్యాలరీలకు తరలించే వాహనాల రూట్ మ్యాప్ రూపొందించడంతో సహా ఇతర ముఖ్యమైన అంశాలను చర్చించారు. నాలుగు మాడ వీధులలో ఎప్పటికప్పుడు భక్తుల నుండి ఫీడ్బ్యాక్ సేకరణ, యాత్రికుల కొరకు మరిన్ని మే ఐ హెల్ప్ యూ సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఇంకా సాంస్కృతిక బృందాలు, సిమ్స్, రుయా, బర్డ్ నుండి అదనపు వైద్యులు మరియు పారామెడికల్ సిబ్బందిని నియమించడం, తిరుమలలో మెరుగైన పారిశుద్ధ్య పనులు మరియు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ సమన్వయంతో తిరుపతిలో కూడా పారిశుద్ధ్య పనుల విస్తృత ఏర్పాట్లపై చర్చించారు. ఈ సమావేశంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఈవోలు శ్రీమతి గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీధర్, టిటిడిలోని వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు. జిల్లా యంత్రాంగం నుండి ఎస్పీ సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి మున్సిపల్ కమిషనర్ శ్రీమతి మౌర్య,ఏపీఎస్ఆర్టీసీ

# పీఈఎస్ మెడికల్ కాలేజ్ మొదటి ఎంబీబీఎస్ పరీక్షల్లో అద్భుత ఫలితాలు



SHAIK SHAISTHA UHS Reg. No.: 23M102010133 | SUMEDHA YENNI UHS Reg. No.: 23M102010137 | DANTHAM KALYANI UHS Reg. No.: 23M102010034 | MACHA SUJITH REDDY UHS Reg. No.: 23M102010086 | TEJASWINI D V UHS Reg. No.: 23M102010139

గుడుపల్లి మండలం సెప్టెంబర్ 19 మనం న్యూస్ :19 సెప్టెంబర్ 2024న డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ, విజయవాడ విడుదల చేసిన ఫలితాల లో పీఈఎస్ మెడికల్ కాలేజ్ తమ విద్యార్థుల అద్భుత ప్రదర్శనను గర్వంగా ప్రకటిస్తోంది. 19 సెప్టెంబర్ 2024న డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్, విజయవాడ విడుదల చేసిన మొదటి ఎంబీబీఎస్-%×% పరీక్షల ఫలితాల్లో, పీఈఎస్ మెడికల్ కాలేజ్ విద్యార్థులు అత్యున్నతమైన 90.67% ఉత్తీర్ణత (150 మంది విద్యార్థుల్లో 136 మంది) సాధించారు. ఈ ఫలితాలు కాలేజ్ అందిస్తున్న విద్యా ప్రమాణాల ప్రమేయాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. విజయం సాధించిన విద్యార్థుల్లో, 6 మంది డిస్టింక్షన్, 79 మంది ఫస్ట్ క్లాస్, మరియు 51 మంది సెకండ్ క్లాస్ సాధించడం గర్వకారణం. ఈ అద్భుత ఫలితాలు పీఈఎస్ మెడికల్ కాలేజ్ విద్యా విధానంలో ఉన్న కఠిన శ్రమ, అంకితభావం మరియు ఉన్నత ప్రమాణాల్ని ప్రతిబింబిస్తున్నాయి. డిస్టింక్షన్ సాధించిన విద్యార్థులను వారి అత్యుత్తమ ప్రదర్శనకు అభినందించ్చారు. జి. మాధవి 81.67 శాతం,డి. కల్యాణి 79.11శాతం,తేజస్విని డి.వి 78.78 శాతం,ఎం. సుజిత్ రెడ్డి 77.33 శాతం,సుమేధ యెన్నీ 76.89 శాతం,షేక్ షైస్తా 75.22%శాతం మార్కులు సాధించారు. ఈ విజయాలు మా విద్యార్థుల అంకితభావం, మా అధ్యాపకుల నైపుణ్యం, మరియు పరిపాలన మద్దతుకు నిదర్శనం. పీఈఎస్ మెడికల్ కాలేజ్ విద్యా ప్రావీణ్యాన్ని మరియు విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని కొనసాగించడంలో మా నిబద్ధతను తెలియజేస్తుంది. మా విద్యార్థులను కాంపాషన్ మరియు సామర్థ్యంతో కూడిన వైద్య నిపుణులుగా తీర్చిదిద్దడం మా లక్ష్యం అని అన్నారు.

# ఘనంగా టేలర్ హై స్కూల్ నందు సైన్స్, మ్యాస్ ఫెయిర్ కార్యక్రమం







ఓపెన్ సెప్టెంబర్19 మనం న్యూస్: కుప్పం మునిసిపాలిటీ కి సంబంధించి టేలర్ హై స్కూల్ నందు పూర్వపు విద్యార్థుల సంఘం తరఫున పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సుదర్శన్ ఆధ్వర్యంలో సైన్స్, నైస్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, కుప్పం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పిఎస్ మునిరత్నం, అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ హెడ్ సురేష్, పాఠశాల పూర్వపు విద్యార్థుల కమిటీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ సురేష్ బాబు, కడా పిడి వికాస్ మర్మత్ తదితరులు విచ్చేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా పాఠశాల వైస్ ప్రిన్సిపల్ సంగీత కన్నన్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థి నాయకులను ఎన్నుకోవడానికి తొలిసారిగా పద్ధతిలో ఓటింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఎన్నికలలో పాఠశాల విద్యార్థి కెప్టెన్ గా 9వ తరగతి గిరీష్, వైస్ కెప్టెన్ గా సభాకనం తోపాటు మరి కొంతమంది విద్యార్థి నాయకులను ఎన్నుకున్నట్టు తెలిపారు. విద్యార్థి నాయకులతోపాటు వివిధ తరగతులలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ముఖ్య అతిథులు ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. అనంతరం పాఠశాల విద్యారి నాయకులతో పాటు హౌస్ సభ్యులు ముఖ్య అతిథులకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. అలాగే పాఠశాల ఔనత్యాన్ని గురించి వివరిస్తూ పాఠశాల ప్రారంభకులు ఎస్ జి టేలర్, సిపి టేలర్ లను అభినందించారు. వారిని ఆదర్శంగా తీసుకుని పాఠశాలను నడిపిస్తున్న పూర్వపు విద్యార్థులను అభినందిస్తూ, పాఠశాల తరఫున ప్రతి సంవత్సరం 50 మంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందజేయడం గర్వించదగ్గ విషయమన్నారు. ముఖ్య అతిధులు కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన ప్రయోగాలను ముఖ్య అతిథులకు వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు, కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్, టిడిపి నాయకులు డాక్టర్ వెంకటేష్, గోపీనాథ్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సంబంధించి 11వ వార్డులో

# ప్రజా సమస్యల ప్రజా వేదిక కార్యక్రమం





కుప్పం సెప్టెంబర్ 19 మనం న్యూస్: కుప్ప మున్సిపాలిటీకి సంబంధించి 11వ వార్డు దళవాయికొత్తపల్లి మరియు అర్బన్ కాలనీ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిరహించిన మునిసిపల్ కమిషనరు శ్రీ వి.శ్రీనివాస కుప్పం పురపాలక సంఘం పరిధిలోని 11వ వార్డు దళవాయికొత్తపల్లి మరియు అర్బన్ కాలనీ నందు ఉదయం 11.00 గంటల నుండి కుప్పం మునిసిపల్ కమిషనరు శ్రీ వి.శ్రీనివాస రావు గారిచే నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు ప్రజల నుండి వివిధ రకాల సమస్యలకు సంబంధించి అర్జీలు స్వీకరిచడం జరిగినది. మరియు ముఖ్యంగా ఈ ప్రాంతము నందు హౌసింగ్ మరియు రేషన్ కార్డులకు సంబందించిన అర్జీలు ఎక్కువగా రావడం జరిగినది. స్వీకరించిన ప్రతి అర్జీని పరిశీలించి అర్జీ దారులకు అక్కడికక్కడే ఎండార్స్ మెంట్ జారీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మునిసిపాలిటీ అద్యక్షులు శ్రీ రాజకుమార్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ సత్యేంద్ర శేఖర్ , మాజీ సర్పంచ్ మణి కౌన్సిలర్లు పి.వేలు , జిమ్ దాము, జాకీర్ , స్థానిక తెదేపా నాయకులు టి.కే సోమశేఖర్ మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు, పురపాలక సంఘం సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# యాజమాన్య పద్ధతులును పాటించండి: ఏ డి ఏ లక్ష్మిదేవి





చిన్నగొట్టిగల్లు సెప్టెంబర్ 19మనం న్యూస్ : వరి సాగు చేసే రైతులు యాజమాన్య పద్ధతుల ను పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని జిల్లా వ్యవసాయ ఉప సంచాలకులు లక్ష్మి దేవి అన్నారు. గురువారం చట్టేవారిపాలెం రైతుల పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఏ డి ఏ లక్ష్మి దేవమ్మ మాట్లాడుతూ వరి పంట సాగు దిగుబడి పెంచడానికి సేంద్రియ పదార్థాల వాడకాన్ని పెంచుతూ భవిష్యత్తు తరాలకు ఆరోగ్యవంతమైన ఫలవంతమైన నేలను అందించాలన్నారు. సమతుల్యంగా పోషక పదార్థాలు వాడకపోతే తెగుళ్ళ వల్ల పంట ఎదుగుదల తగ్గి దిగుబడి తగ్గిపోతుందన్నారు.

పశువుల పేడ , కోళ్ళఎరువు, పట్టణ కంపోస్టు, వానపాముల ఎరువులను సేంద్రియ ఎరువులుగా వాడాలన్నారు . వీటిని రసాయన ఎరువులతో పాటుగా దుక్కిలో వేయడం వల్ల సుమారు 20-25 శాతం నత్రజని ఆదా చేయడంతో పాటు, సేంద్రియ ఎరువులు భూ ఉత్పాదకత శక్తిని పెంచడంలో తోడ్పడుతుందన్నారు. వరి తెగుళ్లకు కార్బన్ హైడ్రోక్లోరైడ్ 400/లీ ఎండు తెగులుకు కాసుగా మైసిన్ 400ఎం. ఎల్ /లీ లో స్ప్రే చేస్తే తెగుళ్ల నివారణ సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమం లో ఏ ఒ ధనలక్ష్మి,శ్రీనివాసులు, ఆర్ బి కే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పుంగనూరు ఇలాకాలో ఆగని వైసీపీ అరాచకాలు..

**భూ కబ్జాకు యత్నించిన వైసిపి నేతలు..**

**బోయకొండలో అర్ధ రాత్రి ఇంట్లోకి చొరబడి దంపతులపై పైశాచిక దాడి..**

**ఎమారనాయుదాలతో కొట్టడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలు..**

**2రోజుల్లో చంపేస్తాం అంటూ మాస్ వార్నింగ్..**



మదనపల్లి, సెప్టెంబర్ 19,మనం న్యూస్: పుంగనూరు ఇలాకాలో వైసీపీ అరాచకాలు పెట్రేగిపోతున్నాయి. చౌడేపల్లి మండలంలోని బోయకొండ ఆలయానికి సమీపాన ఉన్న కోట్ల విలువ చేసే హుండీ సతీష్ కుమార్ భూమిని వైసీపీ నేతలతో చేతులు కలిపి 1015 ఖాతా నంబర్ లోని సగభాగం జయచంద్ర దౌర్జన్యంగా రాయించుకుని కబ్జా చేశాడు. అంతటితో ఆగకుండా కొంత భూములను అక్రమంగా రిజిస్టర్ చేయించారు. దిగువపల్లె గ్రామ విఆర్ఓ రాజన్న ఈ భూ వివాదాలు సృష్టిస్తున్నారన్నారు. కిరాయిలను అర్ధ రాత్రి సమయంలో ఇంటిలోకి పిలుచుకొచ్చి లోపలకి చొరబడి మారనాయుధాలతో బుధవారం రాత్రి సతీష్ కుమార్, మాలతి, సరిత దంపతులపై దాడి చేశారు. ఈ దాడిలో దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. దాడి అనంతరం కూతల కృష్ణ, చదల్ల నుంచి వచ్చిన రెడ్డప్ప లు కిరాయి గుండాలతో కలసి రెండు రోజుల్లో సతీష్ కుమార్ ను చంపేస్తామని మాస్ వార్నింగ్ ఇచ్చారు. దాడిలో గాయపడిన బాధితులను కుటుంబీకులు చికిత్సల కోసం వెంటనే మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించడంతో వైద్యం పొందుతున్నారు. దాడి విషయమై బాధితులు చౌడేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా ఆసుపత్రిలో చికిత్స పొంది తర్వాత వస్తే కేసు నమోదు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. నా వంద ఎకరాల కోట్ల విలువైన భూములను కబ్జా చేయాలని జయచంద్ర, కూతల కృష్ణ, చదల్ల రెడ్డెప్ప, బోయకొండ క్రాస్ లో వుండే వైసీపీ నేతలతో తనకు ప్రాణ హాని ఉంది మాకు రక్షణ కల్పించాలని దంపతులు విజ్ఞప్తి చేశారు...

# భూసమస్యల పరిష్కరించడంలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం




శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 19,మనం న్యూస్. సిపిఐ పార్టీ నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం గురవయ్య అధ్యక్షతన గురువారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం లో ప్రజా సమస్యలు భూ సమస్యలు పరిష్కరించడంలో రెవెన్యూ అధికారులు పూర్తిగా విఫలమైనారని ఆరోపించారు. ఆర్ డి ఓ కి భూ సమస్యల పైన ప్రజా సమస్యల పైన అనేకమార్లు విన్నవించినప్పటికీ ఒక్క సమస్యకు కూడా పరిష్కారం చూపలేదు అన్నారు. ఎస్సీ ఎస్టీ భూములను కొనుగోలుకు ప్రయత్నం చేస్తున్నటువంటి వారిపైన చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో యదేచ్చగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నప్పటికీ అధికారులు నెమ్మకు నీరెత్తినట్లు వ్యవ హరించడం దారుణం అన్నారు. వారం రోజుల క్రితం తొట్టంబేడు సబ్ డివిజన్ పోలీస్ స్టేషన్లో 21.8 కేజీల గంజాయిని పోలీస్ అధికారులు పట్టుకోవడం జరిగిందిని ఈ సమస్యలన్నింటిపై స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దృష్టి పెట్టి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తులసి రాజన్, మండల కార్యదర్శిలు మించల శివకుమార్, మోహన్ రెడ్డి, రొద్దా గోపి, శ్రీనివాసులు ఏఐటీయూసీ అధ్యక్షులు మురళి సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అయ్యప్ప ప్రజానాట్య మండలి నియోజకవర్గ కార్యదర్శి గురవయ్య ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి ముని చందు, ఏఐవైఎఫ్ నాయకులు మునిరాజా శాఖ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.




## చెన్నైలో టెక్నోవిట్ 24 ప్రారంభం

తిరుపతి, సెప్టెంబర్19 మనం న్యూస్: వేలూరు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వీఐటీ) చెన్నై క్యాంపస్ లో గురువారం టెక్నోవిట్ 24 ప్రారంభం అయ్యింది. ఈ కార్యక్రమంలో వీఐటీ వైస్ ప్రెసిడెంట్ శేఖర్ విశ్వనాథన్ అధ్యక్షోపన్యాసం చేశారు. ఆయన మాట్లాడుతూ టెక్నోవిట్ ను విద్యార్థుల కోసం, విద్యార్థులచే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీని ద్వారా తరగతి గది లోని పాఠాలతో పాటు నైపుణ్యాలను పెంచుకునే దిశగా రూపొందించినట్లు చెప్పారు. నాయకత్వ లక్షణాలను పెంచుకునేందుకు దోహద పడుతుందని అన్నారు. వీఐటీ చెన్నై ప్రో వైస్ ఛాన్సలర్ త్యాగరాజన్ మాట్లాడుతూ విద్యార్థులు మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం పేర్కొన్న విధంగా ఫిజికల్, ఎలక్ట్రానిక్, నాలెడ్జ్ సంబంధాలు ఉండే విధంగా విజన్ ను రూపొందించుకోవాలని అన్నారు. గీతం యూనివర్సిటీ ప్రెసిడెంట్, విశాఖపట్నం లోక్ సభ ఎంపీ సిద్దార్థ్ మతుకుమిల్లి మాట్లాడుతూ విద్యార్థులు అంకితభావంతో పని చేస్తూ తమ లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈనెల 21వరకు జరిగే ఈ టెక్నోవిట్ లో 25వేల మంది వివిధ విద్యా సంస్థలు నుంచి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులు గా ఎస్పీ త్యాగరాజన్, డాక్టర్ గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ షాపుల్లో ఫార్మసిస్ట్ కచ్చితంగా ఉండాలి



రామసముద్రం సెప్టెంబర్ 19 మనం న్యూస్: మెడికల్ షాపుల్లో ఫార్మసిస్ట్ కచ్చితంగా ఉండాలి డ్రగ్ ఇన్స్పెక్టర్ కేశవరెడ్డి. మండల కేంద్రంలోని రామసముద్రంలో మరియు చెంబకూరు కేంద్రంలో మెడికల్ షాపులు డ్రగ్ ఇన్స్పెక్టర్ కేశవరెడ్డి తనిఖీలు నిర్వహించారు. తనిఖీలు అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. రామసముద్రం చెంబుకూరు పంచాయతీ కేంద్రాల్లో గురువారం మెడికల్ షాపులు తనిఖీల్లో భాగంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలలో ఫార్మసిస్ట్ లేకుండా మందులు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకొని నోటీసులు కూడా జారీ చేయడం జరుగుతుందని, అలాగే ప్రభుత్వం నిషేధించిన మందులను ఎవరైనా విక్రహిస్తే వారి పైన చర్య తీసుకొని కేసులు కూడా నమోదు చేయడం జరుగుతుందని విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు.

## వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన శాసనసభ్యులు మురళీమోహన్



బంగారుపాళ్యం సెప్టెంబరు - 19 మనం న్యూస్: పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం మండలం, నల్లగాంపల్లె గ్రామంకు చెందిన పి.సరళ, లేట్ పి.విజయ్ కుమార్ దంపతుల కుమారుడి వివాహానికి పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ శ్రీ కలికిరి మురళీమోహన్ గారు హాజరయ్యారు. గురువారం రాత్రి నల్లగాంపల్లె గ్రామంలో జరిగిన శశికుమార్, శరణ్య వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను మురళీమోహన్ గారు ఆశీర్వాదం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్ళ పాటు సుఖఃసంతోషాలతో, పిల్ల పాపలతో కలకాలం జీవించాలని నిండు మనస్సుతో మురళీమోహన్ గారు దీవించడం జరిగింది. ఈ కార్యక్రమంకు బంగారుపాళ్యం మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎన్.పి.జయప్రకాశ్, మండల ప్రధాన కార్యదర్శి జనార్ధన్ గౌడ్ మరియు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లో అదనపు ఈవో తనిఖీలు




తిరుమల,19సెప్టెంబర్,మనం న్యూస్: తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కంపార్ట్మెంట్లు క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు టీటీడీ అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించేందుకు తన ప్రతిరోజు ఆకస్మిక తనిఖీల్లో భాగంగా టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి గురువారం వైకుంఠం కంపార్ట్మెంట్లను పరిశీలించారు. ఇందులో భాగంగా, యాత్రికులకు వివిధ సమయాల్లో అందజేస్తున్న అన్నప్రసాదాలు, తాగునీరు, పాలు అందించే నిర్దేశిత సమయాలను పరిశీలించారు. అదేవిధంగా కంపార్ట్మెంట్ల విడుదల సమయాన్ని పరిశీలించారు. విధుల్లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, విజివో సురేంద్ర, ఏఈఓలు శ్రీహరి,మునిరత్నం, ఏవీఎస్వో మనోహర్ తదితరులు పాల్గొన్నారు.ఐ

## మంత్రి నారా లోకేష్ కు చిన్నగొట్టిగల్లు తెలుగు తమ్ముళ్లు ఘన స్వాగతం



చిన్నగొట్టిగల్లు సెప్టెంబర్ 19 మనం న్యూస్: చిత్తూరు జిల్లా, పూతలపట్టు మీదుగా బంగారుపాళ్యం పర్యటనలో భాగంగా వెళ్తున్న ఆంధ్ర రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు చిన్నగొట్టిగల్లు తెలుగు తమ్ముళ్లు గురువారం దామినేడు వద్ద ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో తమ అభిమాన నాయకుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు స్వాగతం పలికేలా అభినందనలు తెలియజేయడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. నారా లోకేష్ పాదయాత్ర చేస్తున్న సమయంలో ఆయనతో కలిసి పాదయాత్రలో పాల్గొన్న విషయాలును జ్ఞాపకంగా నెమరు వేసుకున్నారు. పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి నారా లోకేష్ చేసిన పాదయాత్ర తో కూటమి తో పాటు,తెలుగుదేశం పార్టీ ఘన విజయాన్ని సొంతం చేసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి, క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే శివకుమార్, మండల మహిళా అధ్యక్షురాలు చిట్టెమ్మ, ప్రధాన కార్యదర్శి మదన్మోహన్, ఆర్ వి రమణ రెడ్డి,మోహన్ రెడ్డి,కృష్ణమూర్తి,సుబ్రహ్మణ్యం మాజీ సర్పంచ్ సహదేవరెడ్డి కుమారస్వామి రెడ్డి మల్లికార్జున్ రెడ్డి, జెడి బాలాజీ, గురుమూర్తి,అనంత చంద్రశేఖర్,మౌలాలి, వెంకటరత్నం, విజయ్ శేఖర్ గౌడ్, రాజగోపాల్ నాయుడు,రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ పర్యటన పై తగు సూచనలు ఇచ్చిన కలెక్టర్.

చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం లో గౌ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటి మానవ వనరుల శాఖ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖల మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారు ఈనెల 19,20 వ మంత్రి గారి పర్యటన పై ఏర్పాట్లు ను.గురువారం రాత్రి పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి.. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ ఎన్.రాజశేఖర్, పలమనేరు ఆర్డిఓ మనోజ్ రెడ్డి జెడ్పిసిఈఓ గ్లోరియా,డిపిఓ లక్ష్మి సంబంధిత అధికారులు కలరు.

## సరిహద్దులు దాటుతున్న ఇసుక అక్రమరవాణాపై
## శ్రీసిటీ పోలీసుల ఉక్కుపాదం.. అక్రమార్కుల గుండెల్లోగుబులు




వరదయ్యపాలెం, సెప్టెంబర్ 19, మనం న్యూస్,శ్రీసిటీ డీఎస్పీ పైడేశ్వరరావు ఆదేశాలు సీఐ బీవీ శ్రీనివాసులు నేతృత్వంలో ఎస్సై హరిప్రసాద్ %ు% పోలీసులు మెరుపుదాడి తమిళనాడుకు తరలిస్తున్న మూడు ఇసుకలారీలు సీజ్, కేసు నమోదు చేసిన శ్రీసిటీ పోలీసులు అధికారుల కళ్లుగప్పి గుట్టుచప్పుడు కాకుండా రాత్రివేళల్లో ఇసుకను కొల్లగొట్టి అక్రమంగా తమిళనాడుకు తరలిస్తున్న ఇసుక అక్రమార్కులపై శ్రీసిటీ పోలీసులు ఉక్కుపాదం మోపారు. వరదయ్యపాలెం మండలం రాచకండ్రిగ సమీపంలో శ్రీసిటీ సీఐ బీవీ.శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎస్సై హరిప్రసాద్ %ు% పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమతులు లేకుండా రహస్యంగా తమిళనాడు వైపుగా వెళుతున్న మూడు ఇసుక లారీలను గుర్తించి సీజ్ చేశారు. వాహనాల డ్రైవర్లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి ఈ ఇసుక అక్రమ రవాణా వెనుక ఉన్న మాఫీయాపై విచారణ చేపడుతున్నారు.

## సి. యం రిలీఫ్ ఫండ్‌కి
## పది లక్షల విరాళమిచ్చిన యస్. సి. వి నాయుడు



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 29,మనం న్యూస్: మాజీ ఎమ్మెల్యే ఎస్సివినాయుడు సీఎం రిలీఫ్ పండ్ కి రూ. 10లక్షలు విరాళం అందజేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని గురువారం యస్. సి. వి నాయుడు విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయవాడ వరదభాధితుల సహాయార్థం సి. యం రిలీఫ్ ఫండ్ కి 10,00,000 (పది లక్షలు ) రూపాయల చెక్కును అందజేశారు. అయన తో పాటు ఆయన తనయులు డా. శ్రీకాంత్ నాయుడు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సినీ పక్కిలో మహిళ మెడ నుంచి
## బంగారు చైన్ను దోచుకెళ్లిన దుండగులు

సత్యవేడు, సెప్టెంబర్ 19, మనం న్యూస్,తిరుపతి జిల్లా సత్యవేడు పట్టణంలో పట్టపగలే సినీ పక్కిలో మహిళ మెడ నుంచి బంగారు చైన్ను గుర్తు తెలియని దుండగులు దోచుకెళ్లిన సంఘటన గురువారం ఉదయం చోటుచేసుకుంది.పట్టణంలోనే పిల్లలు గుడి వీధిలో నివసిస్తున్న అనసూయమ్మ వస్తువులు కొనుక్కోవడానికి నడుచుకుంటూ మార్కెట్కు వస్తున్నారు.ఈ నేపథ్యంలో ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు యువకులు ఆమె వద్ద ఆగారు.అనసూయమ్మ మెడలోని బంగారు చైను చూపిస్తూ దొంగలు అధికంగా తిరుగుతున్నారన్నారు.రాజస్థాన్ నుంచి వచ్చిన స్పెషల్ బ్రాంచ్ పోలీసులమంటూ మెడలోని బంగారు చైన్ను తీసేయాలన్నారు.దీంతో గుర్తు తెలియని దుండగులు అనసూయమ్మ మెడ నుంచి బంగారు చైన్ తీసుకొని ఆమె కొంగులో బంగారు చైన్ను ముడి వేస్తున్నట్టు చూపిస్తూ రాళ్ల సంచిని ముడివేసి చైన్ దోచుకుని ద్విచక్ర వాహనంపై పరారయ్యారు.వారు పరారైన మరుక్షణమే అనసూయమ్మ కొంగు విప్పి చూడగా రాళ్లు కనిపించింది.దీంతో ఆందోళనకు గురైన అనసూయమ్మ స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు.దాదాపు నాలుగు సవర్ల బంగారం అపహరణకు గురైంది.ఈ నేపథ్యంలో సీఐ మురళి నాయుడు, ఎస్ఐ రామస్వామి సంఘటన స్థలం చేరుకున్నారు.పట్టణంలోనే గంగ మెట్ట,సూపర్ మార్కెట్ తదితర ప్రాంతాలను పరిశీలించి అక్కడ సీసీ ఫుటేజ్ సేకరించే పనిలో పడ్డారు.దీనిపై బాధితురాలు అనసూయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు ఎస్ఐ రామస్వామి చెప్పారు.అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి ఎస్సై రామస్వామిఅపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై రామస్వామి కోరారు. ప్రధానంగా ఇండ్ల నుంచి బంగారు ఆభరణాలతో బయట వచ్చేవారు అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త వహించాలన్నారు.ఒకవేళ అపరిచిత వ్యక్తులు తారసపడితే పడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి అన్నారు.ఒకసారి పోలీసులమని,ఒకసారి మీకు తెలిసిన బంధువులు పేర్లు చెప్పి మోసం చేసే వారి పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన స్పష్టం చేశారు.అపరిచిత వ్యక్తులు పరిచయం అయ్యే సందర్భంలో అనుమానం కలిగిన వెంటనే అప్రమత్తంగా వ్యవహరించి పోలీసులకు సమాచారం ఇస్తే క్షణాల్లో పోలీసులు అక్కడికి వాలిపోతారన్నారు.అంతే తప్ప గుర్తు తెలియని వ్యక్తులు చెప్పే మాయమాటలకు లోబడితే విలువైన బంగార ఆభరణాలు,నగదు అవహరణకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు.



దీని పట్ల ప్రజలు సామాజిక స్పృహతో ముందుకెళ్తూ పోలీసులకు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## గొర్రెల సంతలో జూదగాళ్ల జోరు...!

(మొదటి పేజీ తరువాయి)

వచ్చే మామూళ్లు లక్షల్లో ఉంటాయనే ఆరోపణలు ఉన్నాయి. జూదగాళ్ళ వ్యవహార శైలిపై అనేక మంది రైతులు గతంలో ఫిర్యాదు చేసిన ఫలితం లేదనే విమర్శలు ఉన్నాయి. జాతీయ రహదారి పక్కనే చిల్లకూరు పోలీస్ స్టేషన్ ఉండడం సంత నిర్వహణ ప్రాంతానికి సమీపంలో ఉన్నా పోలీసులు జూదగాళ్ళపై ఎలాంటి చర్యలు తీసుకోరనే ఆరోపణలు ఉన్నాయి. పోలీస్ స్టేషన్ లో అధికారులు, సిబ్బంది మారినా జూదగాళ్ళ మత్తులో జోగుతారనే విమర్శలు ఉన్నాయి. రెక్కాడితే గాని డొక్కాడని అనేకమంది అమాయక రైతులు జూదగాళ్ళ బెదిరింపులతో కష్టపడ్డ సొమ్మును కాజేసుకుంటున్నారని పోలీసులకు తెలిసినా పట్టించుకోరు అనే ఆరోపణలు ఉన్నాయి. ఏది ఏమైనప్పటికీ గొర్రెల సంతలో నిర్వహించే జూదగాళ్ళ జూదానికి అనధికారికంగా పోలీసుల సహకారం ఉందనే విమర్శలు బలంగా ఉన్నాయి. ఇకనైనా పోలీసు ఉన్నతాధికారులు ప్రతి శుక్రవారం నిర్వహించే గొర్రెల సంతలో జూదగాళ్ళ జూదం పై ప్రత్యేక దృష్టి సారించి రైతుల కష్టాన్ని జూదగాళ్ళు దోచుకుంటున్న విధానంపై చట్టపరమైన చర్యలు తీసుకుని రైతులను కాపాడాలని అనేక మంది రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# యువగళం పాదయాత్రలో ఇచ్చిన
# హామీ నెరవేర్చిన రాష్ట్ర మానవ వనరులు, ఐటి శాఖ మంత్రి

**నేడు (20.09.2024) బంగారుపాలెం సి హెచ్ సి లో కిడ్నీ బాధితులకు అండగా డయాలసిస్ కేంద్రం ప్రారంభించనున్న మంత్రి**

**బంగారుపాళెం సి హెచ్ సి లో 30 పడకలతో ఏర్పాటు చేసిన నూతన భవనం ప్రారంభించినున్న మంత్రి**

**రూ.3 కోట్లతో 5 డయాలసిస్ యూనిట్ల ఏర్పాటు**

**కిడ్నీ బాధితులకు ఇదొక శుభ వార్త రూ.2,500 ల విలువ గల డయాలసిస్ పూర్తి గా ఉచితం : జిల్లా కలెక్టర్**



చిత్తూరు, సెప్టెంబర్ 19: కిడ్నీ బాధితులకు అండగా బంగారుపాళెం ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ను,30 పడకలతో ఏర్పాటు చేసిన నూతన భవనాన్ని ఈ నెల 20న రాష్ట్ర మానవ వనరులు, ఐటి, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రారంభించనున్నారని జిల్లా కలెక్టర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బంగారుపాళెం పరిసర ప్రాంతాలలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వారు వ్యయ ప్రయాసలకు ఓర్చి తిరుపతి స్విమ్స్,చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి వంటి ఇతర ప్రాంతాలకు వెళ్ళి వైద్యం చేయించుకునే అవసరం లేకుండా నేషనల్ హెల్త్ మిషన్ లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ప్రధాన మంత్రి నేషనల్ డయాలసిస్ ప్రోగ్రామ్ (%ూవీచీణూ%) లో భాగంగా బంగారుపాళెం సి హెచ్ సి లో సుమారు రూ.3 కోట్లతో ఏర్పాటు చేసిన డయాలసిస్ సదుపాయాన్ని మంత్రి ప్రారంభించనున్నారన్నారు. కిడ్నీ బాధితులకు ఇదొక శుభ వార్త అని అన్నారు. దీనితో పాటు సి హెచ్ సి ప్రాంగణం లో నూతనంగా నిర్మించిన అవుట్ పేషంట్ విభాగం (ఓ పి డి బ్లాక్) ను మంత్రి ప్రారంభించనున్నారన్నారు.

బంగారుపాళెం ప్రాంతం లో 72 మంది డయాలసిస్ పేషెంట్ లు ఉన్నారని వీరికి డయాలసిస్ సెంటర్ చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ డయాలసిస్ సెంటర్ ను పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో రాహి కేర్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సమన్వయంతో నిర్వహించడం జరుగుతుందన్నారు. రూ.2,500 విలువ గల వైద్య సేవలను కిడ్నీ బాధితులకు ప్రభుత్వం ఉచితంగా అందించనుందన్నారు. ప్రస్తుతం డయాలసిస్ సెంటర్ లో 5 హీమో డయాలసిస్ మెషిన్ లు, 5 బెడ్ లను ఏర్పాటు చేసి ఉదయం, మద్యాహ్నం రెండు షిఫ్ట్ లలో 10 మందికి నిష్ణాతులైన వైద్యుల పర్యవేక్షణలో డయాలసిస్ నిర్వహించడం జరుగుతుందని, భవిష్యత్తులో అవసరం మేరకు వైద్య సేవలను విస్తరించడం జరుగుతుందన్నారు.ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇప్పటి వరకు చిత్తూరు, కుప్పం, పుంగనూరు, మదనపల్లె, నగరి, శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రులలో డయాలసిస్ సెంటర్లలో మొత్తం 66 డయాలసిస్ యూనిట్ లతో కిడ్నీ బాధితులకు సేవలందించడం జరుగుతున్నదన్నారు. 2024 సంవత్సరంలో ఆగస్టు వరకు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రులు చిత్తూరులో 114 మందికి 3356 సెషన్ లు, మదనపల్లెలో 109 మందికి 3,486 సెషన్ లు, ఏరియా ఆసుపత్రులు పుంగనూరులో 109 మందికి 3486 సెషన్ లు, కుప్పంలో 68 మందికి 2,197 సెషన్ లు, శ్రీకాళహస్తిలో 85 మందికి 425 సెషన్ లు, నగరిలో 28 మందికి 1,092 సెషన్ లు నిర్వహించడం జరిగిందన్నారు. దీర్ఘకాలికంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా రూ.10,000 లు పెన్షన్ గా అందించడం జరుగుతున్నదన్నారు. 20 వ తేదీ బంగారుపాళెం మండలం లో పర్యటన వివరాలు ఉ. 8.30 గం.లకుతగ్గు వారి పల్లి ఎస్ ఎల్ వి కళ్యాణ మండపం వద్ద మంత్రి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొననున్నారని,

# ఏమైనా సమస్యలు ఉంటే మీరు స్వేచ్ఛగా రండి

**ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**



నెల్లూరు, మనం న్యూస్ : నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని సౌత్ మోపూరు సెంటర్లో 5 కోట్ల రూపాయల నిధులతో ములుముడి - తాటిపర్తి రోడ్డుకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి , టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి లు గురువారం శంకుస్థాపన చేశారు.

అద్వాన్నపు రోడ్ల గురించి ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు తో ప్రత్యేకంగా మాట్లాడి ఈ రోడ్డు కు 5 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించా అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు.

భవిష్యత్తులో అంతిమంగా కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా మంచి లక్ష్యంతో సాగే నియోజకవర్గంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఉంటుందని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ నెల 22వ తేదీ నరసింహ స్వామి పాదాల చెంత దేవరపాలెం గ్రామం నుంచి నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు.

ప్రతి గ్రామంలో కూడా నారా లోకేష్ ఆరోగ్య రక్ష వైద్య శిబిరం ఉంటుందని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోండి అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు.

ఆరోగ్యశ్రీ క్రింద రాని వ్యాధులకు స్నేహితుల, హాస్పిటల్స్ సహకారంతో ఉచితంగా వైద్యం చేయించే బాధ్యత నేను తీసుకుంటా అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. ఒకే నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యే గా గెలవడం అంటే ఆషామాషి కాదని నన్ను ఓడించేందుకు నా ప్రత్యర్థులందరూ ఒకటై, కోట్లు కుమ్మరించినా నెల్లూరు రూరల్ ప్రజలు నన్ను గుండెల్లో పెట్టుకున్నారని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. 36వేల భారీమెజారితో నెల్లూరు రూరల్ ప్రజలు నన్ను గెలిపించారు. 26 డివిజన్లు, 18 గ్రామాలలో ప్రతి డివిజన్, ప్రతి గ్రామంలో నాకే మెజారిటీ వచ్చిందని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు.

నాకు ఓటు వేయనివారు, నాకువ్యతిరేకంగా చేసినవాళ్లకు కూడా మీకు ఏమైనా సమస్యలు ఉంటే మీరు స్వేచ్ఛగా రండి ,నా చేతిలో ఉంటే చేసేదానికి మీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎప్పుడూ సిద్ధంగా ఉంటాడు అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు.

# నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి బిజీ పర్యటన







కావలి, మనం న్యూస్, సెప్టెంబరు 19:: కావలి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలోని పలువురి కుటుంబాలను సందర్శించి గురువారం బిజీ బిజీగా గడిపారు. ముందుగా కావలి పట్టణం ముసునూరులోని వారి నివాసంలో ఎమ్మెల్సీ మేరుగ మురళీ మర్యాదపూర్వకంగా విచ్చేసి కలిసి ప్రస్తుత తాజా పరిస్థితులపై చర్చించారు. అనంతరం కావలి పట్టణం 13వ వార్డు కి చెందిన వైఎస్ఆర్సీపీ నాయకులు డేగా కృష్ణారెడ్డి కుమార్తె డేగా యోగిత కు మెడిసిన్ లో పీజీ చదువుటకు రాష్ట్ర స్థాయి లో 57వ ర్యాంకు సాధించినందున మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి 13వ వార్డులోని వారి నివాసమునకు వెళ్లి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేసినారు. అలాగే కావలి పట్టణం 11వ వార్డుకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి నెల్లూరు లోని నారాయణ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న సందర్భంగా హాస్పిటల్ కి వెళ్లి వారినీ మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మరియు వైఎస్ఆర్సీపీ పట్టణ నాయకులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, తదితరులు ఉన్నారు. కావలి పట్టణం 8వ వార్డు వైఎస్సార్ సీపీ నాయకులు పుత్తూరు నాగాచారి సోదరులు సుధా ఆచారి కుమారుడు వివాహం ఇటీవల జరిగిన సందర్భంగా వారి నివాసమునకు వెళ్లి వధూవరులను మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మరియు వైఎస్ఆర్సిపి పట్టణ నాయకులు పాల్గొని ఆశీస్సులు అందజేశారు. కావలి పట్టణ 30 వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు బొగ్గవరపు శ్రీనివాసులు అన్న బొగ్గవరపు తిరుపతి రావు ఇటీవల అనారోగ్యంతో హాస్పిటల్ నందు చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా వారి నివాసమునకు వెళ్లి వారిని వారి కుటుంబ సభ్యులను మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు పాల్గొని పరామర్శించారు. బోగోలు మండలంలో:బోగోలు మండల వైఎస్ఆర్సీపీ నాయకులతో కావలి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పలు ప్రాంతాల్లో సందర్శించారు. బోగోలు మండలం తాళ్లూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏసు పోగు బాలచంద్ర కుమార్తె వివాహము ఇటీవల జరిగినందున వారి ఇంటికి వెళ్లి వధూవరులను కావలి నియోజక వర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పాల్గొని వారిని ఆశీర్వదించారు. బోగోలు మండలం తాళ్లూరు వైఎస్ఆర్సిపి నాయకులు గోత్తల శేషయ్య అనారోగ్యంతో బాధపడుతున్నందున వారి నివాసమునకు వెళ్లి వారిని పరామర్శించారు. బోగోలు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్రి అంకులయ్య ఇటీవల అనారోగ్యం కారణంగా హాస్పిటల్ నందు చికిత్స పొంది నెల్లూరులోని వారి కుమార్తె నివాసం నందు ఉన్న సందర్భంగా వారి నివాసమునకు వెళ్లి వారిని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి పరామర్శించారు.

దగదర్తి మండలంలో:దగదర్తి మండలం వైస్ ఎంపీపీ మరియు మండల యువత అధ్యక్షులు వెలినేని మహేష్ నాయుడు తల్లి ఇటీవల మరణించి నందున దగదర్తి మండలం బోడిగుడిపాడు లోని వారి నివాసమునకు వెళ్లి వారిని నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పరామర్శించారు. దగదర్తి మండలం ఊచగుంటపాలెం వైఎస్సార్సీపి నాయకులు చిరసాని వరుణ్ రెడ్డిని నెల్లూరు లోని వారి నివాసమునకు వెళ్లి మర్యాదపూర్వకంగా కావలి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కలిసి పరామర్శించారు. దగదర్తి మండలం నారాయణపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ఎంపీటీసీ వట్టికాళ్ళ తిరుపతయ్య మనవరాలి వివాహము ఇటీవల జరిగినందున వారి నివాసమునకు వెళ్లి వధూవరులను మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి ఆశీర్వదించారు. ఇలా మాజీ శాసన సభ్యులు ప్రతాప్ కుమార్ రెడ్డి పర్యటనలో ఆయా ప్రాంతాల వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ సచివాలయంలో ఎన్డీఏ కూటమి నేతల తో జనసైనికులు సంబరాలు





కావలి, మనం న్యూస్:కావలి నియోజకవర్గం, కావలి మండలంలోని చెన్నాయపాలెం గ్రామపంచాయతీ సచివాలయంలో జనసేన నాయకులు, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులు ఆలా శ్రీనాథ్ కేక్ కట్ చేసి గురువారం సంబరాలు చేసుకున్నారు. ఎన్డీఏ కూటమి నేతలతో కలసి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. సందర్భంగా శ్రీనాథ్ మాట్లాడుతూగ్రామసభల నిర్వహణలో రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రపంచ రికార్డు సాధించడం హర్షనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన తో పాటు చెన్నాయ పాలెం, పెద్ద పట్టపు పాలెం పంచాయితీ జనసేన నాయకులు గంగనగారి గిరిబాబు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, బిజెపి నాయకులు అందరూ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ సూచన మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. గ్రామాలు పట్టణాలకు పట్టుకొమ్మలని గ్రామాల్లో పంచాయతీల అభివృద్ధి లక్ష్యంగా మన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సభల్లో నిర్వహించడమే కాకుండా అక్కడ సమస్యల తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టారని తెలిపారు. ప్రపంచ రికార్డు సాధించటం రాష్ట్ర ప్రజలంతా గర్వించాల్సిన విషయం అన్నారు. ఒకే రోజు 13326 గ్రామ సభలు నిర్వహించటంలో ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు కృషి కూడా వుందని అది ఎవరికి సాధ్యం కాదని అన్నారు. పని పట్ల నిబద్ధత ఉండేవారు మాత్రమే సాధించ గలరని చెప్పారు. గ్రామ స్వరాజ్య సాధనకు పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇలాంటి పరిస్థితులు గతంలో ఎన్నడూ లేవు అని వ్యాఖ్యానించారు. సమస్యల పరిష్కారంలో దేశానికి పవన్ కళ్యాణ్ రోల్ మోడల్ గా నిలిచారని సంతోషం వ్యక్తం చేశారు. మాటల్లో కాదు చేతల్లో చూపించిన మహా నాయకుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు. ఇదే స్ఫూర్తి తో కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లాలి అని పిలుపునిచ్చారు.

జనసేన పార్టీ అధ్యక్షులు చేస్తున్న సేవలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అప్పుడే జనసేన పార్టీ బలపడుతుందని, తద్వారా పార్టీకి మేలు జరుగుతుందన్నారు. పవన్ కళ్యాణ్ భవిష్యత్తు తరాల ఆశాకిరణమని ఈ 100 రోజు పాలనలో కావలిలో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అందులో భాగంగా ముసునూరు రోడ్డు గెలిచిన వెంటనే వేపించడం జరిగిందని, తుమ్మలపెంట రోడ్డు దగదర్తి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందని ఆయనకు అన్ని విధాల జనసేన పార్టీ తరపున మేమందరం అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు గుంటుపల్లి కిష్టయ్య, గంగన గారి గిరిబాబు, జనసేన నాయకులు, సాయి, శివకుమార్ , రాంబాబు, డాన్, టిడిపి నాయకులు, ఎల్లం గారి ప్రసాద్, చిట్టిబాబు, పెంచలయ్య, రాంబాబు, రాము, గోవిందు, జయరాం, బిజెపి నాయకులు, పోల్ రెడ్డి జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టండి

**జిల్లా కలెక్టర్ ఆనంద్**



నెల్లూరు, మనం న్యూస్: జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించి, జిల్లా పారిశ్రామికాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట లోని ఎస్.ఆర్.శంకరన్ హాలులో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. తొలుత గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను పరిశ్రమల శాఖ జిఎం సుధాకర్ కమిటీ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటవుతున్న పరిశ్రమలకు అన్ని అనుమతులు, భూసేకరణ, నీటివసతి, విద్యుత్ మొదల్కెన సదుపాయాలు వేగంగా కల్పించేందుకు అన్నిశాఖల అధికారులు కృషిచేయాల న్నారు. పరిశ్రమల ఏర్పాటుతోనే జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి సాధ్యమని, ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, ఈ దిశగా కమిటీ సభ్యులు పనిచేయాలని సూచించారు. పరిశ్రమల ఏర్పాటులో వున్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించి జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు పనులు త్వరగా మొదలయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. నిర్దిష్ట గడువులోగా సమస్యలను పరిష్కరించాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు వస్తున్న దరఖాస్తులను నిబంధనల మేరకు ఆమోదించాలన్నారు. దరఖాస్తులను ఎందుకు తిరస్కరిస్తున్నారో ఆయా పరిశ్రమల నిర్వాహకులకు తెలిపి, రెక్టిఫికేషన్ చేయించి మళ్లీ ఆయా పరిశ్రమల నిర్వాహకుల చేత దరఖాస్తులు పెట్టించాలని అధికారులకు సూచించారు. క్లస్టర్ డెవలప్‌మెంటు ప్రోగ్రాంను పక్కాగా అమలు చేయాలన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి, ఆయా పథకాలను అందించి వారు మరింత ఆర్థికంగా వ్యాపారాన్ని వృద్ధి చేసుకునేందుకు సహకరిం చాలన్నారు. యూనిట్ల విస్తరణ, మరొక యూనిట్ స్థాపనకు పిఎంఈజిపి పథకాన్ని బ్యాంకర్లతో మాట్లాడి అందించాలని సూచించారు. అర్హుల్కెన లబ్ధిదారులందరికి పిఎంఈజిపి పథకం వర్తించేలా లబ్ధిదారుల సర్వే చేసి ఎంతమేర రుణం అవసరమో తెలుసుకుని దరఖాస్తు చేయించాలన్నారు. రెడిమెడ్స్, గోల్డ్, ఆఫ్‌సెట్, వెబ్‌ప్రింటింగ్, నోట్‌బుక్ తయారీ క్లస్టర్ లబ్ధిదారులను ఎంపిక చేసి ఖాదీ విలేజ్ ఇండస్ట్రీయల్ బోర్డు, జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా రుణాల మంజూరుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, పరిశ్రమల శాఖ జిఎం సుధాకర్, ఎపిఐఐసి డిప్యూటీ జోనల్ మేనేజర్ సురేష్, జడ్ఎం శేఖర్ రెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్ ప్రదీప్, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు ఈఈ రాజశేఖర్, ఉపాధి కల్పనా అధికారి వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్ సమక్షంలో మంత్రి నారాయణ ఆధ్వర్యంలో

# టీడీపీలో చేరిన 14 మంది వైసీపీ కార్పొరేటర్లు

**14 మంది వైసీపీ కార్పొరేటర్లతో పాటు వైసీపీ ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడు ముక్కాల ద్వారకానాథ్ టీడీపీలో చేరిక**

**కీలకంగా వ్యవహరించిన వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, పట్టాభిరామిరెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్**



నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): ఆంధ్ర రాష్ట్రంలోనే నెల్లూరు రాజకీయాలకు సపరేట్ రూట్ ఉంది. సింహపురి రాజకీయ వేడి రాష్ట్రమంతా ఉంటుందనే జగమెరిగిన సత్యం... ఈ నేపథ్యంలో నెల్లూరులో రాజకీయం రసవత్తరంగా మారింది. ఎన్నడూలేనివిధంగా నెల్లూరులో రాష్ట్రపురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చేపడుతున్న అభివృద్ధి, కార్యకర్తలకు కల్పిస్తున్న భరోసా, ప్రజలకు ఇస్తున్న ధైర్యాన్ని చూసిన పలువురు వైసీపీ కార్పొరేటర్లు మనసు మార్చుకుంటున్నారు. నారాయణ సార్‌తోనే అభివృద్ధి జరుగుతుందని భావించి టీడీపీలో చేరేందుకు ముందుకొచ్చారు.

ఈ నేపథ్యంలో గురువారం ఉదయం అమరావతిలోని ఉండవల్లి సీఎం నివాసంలో మంత్రి నారా లోకేష్ సమక్షంలో పురపాలకశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో నెల్లూరు నగరపాలక సంస్థ 14 మంది వైసీపీ కార్పొరేటర్లు, ఆర్యవైశ్యసంఘం రాష్ట్ర వైసీపీ అధ్యక్షుడు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీలో చేరిన వారిలో 3వ వార్డు కార్పోరేటర్ సంక్రాంతి అశ్విని, 4వ వార్డు కార్పోరేటర్ పి.ప్రత్యూష, 5వ వార్డు కార్పోరేటర్ ఓ.రవిచంద్ర, 6వ వార్డు కార్పోరేటర్ ఎమ్.మస్తానమ్మ, 10వ వార్డు కార్పోరేటర్ కిన్నెర ప్రేమ్ కుమార్, 11వ వార్డు కార్పోరేటర్ గోతం అరుణ, 14వ వార్డు కార్పోరేటర్, రాష్ట్ర వైసీపీ ప్రధానకార్యదర్శి కర్తం ప్రతాప్ రెడ్డి, 15వ వార్డు కార్పోరేటర్ జి.వెంకటేశ్వర్ రెడ్డి, 16వ వార్డు కార్పోరేటర్ వి.శ్రీకాంత్ రెడ్డి, 47వ వార్డు కార్పోరేటర్ పొట్లూరు రామకృష్ణ, 48వ వార్డు కార్పోరేటర్ షేక్ ఇంతియాజ్, 49వ వార్డు కార్పోరేటర్ వి.రాజేశ్వరి, 51వ వార్డు కార్పోరేటర్ కాయల సాహిత్య, 54వ వార్డు కార్పోరేటర్ షేక్ సఫియా బేగం, కో-ఆప్షన్ మెంబర్ షేక్ జమీర్‌తో పాటు వైసీపీ ఆర్యవైశ్యసంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముక్కాల ద్వారకానాథ్ ఉన్నారు. తామంతా టీడీపీలో చేరుతామని మంత్రి నారాయణకు వారు ఆశ్రయించారు. ఇందుకు సుముత వ్యక్తం చేసిన మంత్రి నారాయణ... వారందరినీ నారా లోకేష్ సమక్షంలో పార్టీ కండువాలు కప్పి సాదరంగా టీడీపీలోకి ఆహ్వానించారు. టీడీపీ శ్రేణుల సమన్వయంతో నెల్లూరు నగరాభివృద్ధికి కృషి చేయాలని పార్టీలో చేరిన వారికి మంత్రి నారాయణ సూచించారు. అయితే ఈ చేరికలకు వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, టిడిపి నాయకులు పట్టాభిరామిరెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ కీలకంగా వ్యవహరించారు. నెల్లూరు కార్పొరేషన్‌లోని 54 డివిజన్లలో ఇప్పటివరకు 42 మంది వైసీపీ కార్పొరేటర్లు, ఒకరు కో-ఆప్షన్ సభ్యుడుతో కలిపి 43 మంది టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మొత్తంగా నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలో 23 మంది, రూరల్ నియోజకవర్గపరిధిలో 20 మంది కార్పొరేటర్లు అధికారికంగా టీడీపీలో చేరారు. కాగా ఇదిలాఉంటే మరికొంత మంది వైసీపీ శ్రేణులు పెద్దసంఖ్యలో అతిత్వరలో టీడీపీలో చేరనున్నట్లు సమాచారం. ఇదే జరిగితే నెల్లూరులో వైసీపీ భూస్థాపితం కానుందని పలువురు అంటున్నారు.





# దాతృత్వం చాటుకున్న నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం

**తండ్రి అడుగుజాడల్లో ఆదర్శంగా పయనిస్తున్న కుమార్తెలు సింధూర, షరణి**

**వరద బాధితుల సహాయార్థం రెండు తెలుగు రాష్ట్రాలకు రూ.5 కోట్ల విరాళం**

**గతంలో ఆంధ్ర సీఎం చంద్రబాబుకు రూ.2.5 కోట్ల చెక్ ఇచ్చిన మంత్రి నారాయణ కుటుంబసభ్యులు**

**ప్రస్తుతం తెలంగాణా సీఎం రేవంత్‌రెడ్డికి మరో రూ.2.5 కోట్ల చెక్ అందజేసిన నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం**

నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): వరద బాధితులను ఆదుకోవడంలో నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం తమ దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. తమ తండ్రి అయిన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అడుగుజాడల్లో కుమార్తెలు సింధూర, షరణి నడుస్తూ ఆదర్శవంతంగా నిలిచారు. ప్రకృతి వైపరీత్యానికి గురైన రెండు తెలుగు రాష్ట్రాలను తమవంతుగా ఆదుకునేందుకు రూ.5 కోట్ల భారీ విరాళం ప్రకటించి సీఎం సహాయనిధికి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడును నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్లు పొంగూరు సింధూర, పొంగూరు షరణి, ప్రెసిడెంట్ కె. పునీత్ కలిశారు. తమవంతుగా విజయవాడ వరద బాధితుల కోసం రూ.2.5 కోట్ల చెక్‌ను అందజేశారు. బాధిత ప్రజలను ఆదుకునేందుకు తామెప్పుడు ముందుంటామని వారు భరోసా ఇచ్చారు. దీంతో సీఎం చంద్రబాబు నారాయణ విద్యాసంస్థల యాజమాన్యానికి అభినందించారు.

అదేవిధంగా తెలంగాణా వరద బాధితుల సహాయార్థం నారాయణ విద్యా సంస్థల తరఫున మరో రూ.2.5 కోట్ల రూపాయల విరాళం అందజేశారు. తెలంగాణా రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డిని నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్లు పొంగూరు సింధూర, పొంగూరు షరణి, ప్రెసిడెంట్ కె. పునీత్ తదితరులు కలిశారు. ఆ మేరకు వరద బాధితుల సహాయార్థం చెక్‌ను అందజేశారు. దీంతో సీఎం రేవంత్‌రెడ్డి నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం సేవలను కొనియాడారు.

# పారదర్శంగా ఇసుక పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ ఆనంద్**



నెల్లూరు, మనం న్యూస్ : జిల్లాలో ప్రజలకు సులభతరంగా, పారదర్శకంగా ఇసుకను పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వివరించారు. గురువారం సాయంత్రం అమరావతి సచివాలయం నుంచి ఏపీ సాండ్ మేనేజ్మెంట్ సిస్టం (ఏపీ సాండ్ పోర్టల్) పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుంచి కలెక్టర్, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆనంద్ జిల్లాలో ఇసుక పంపిణీ వివరాలను సీఎంకు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇసుకను అందిస్తున్నామని, ప్రస్తుతం 30 వేల టన్నుల ఇసుక అందుబాటులో ఉందని చెప్పారు. పోతిరెడ్డి పాలెం, సంగం, సురాయపాలెం స్టాక్ యార్డ్ ల నుంచి ఇసుకను సరఫరా చేస్తున్నామని చెప్పారు. డీసిల్టేషన్ ప్రక్రియ కూడా చేపట్టినట్లు చెప్పారు. అక్టోబర్ 15 నుంచి పల్లిపాడు, మినగల్లు, విరువూరు, పడమటి కంభంపాడులో ఓపెన్ ఇసుక రీచ్ లు మాన్యువల్ పర్మిషన్ తో అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు చెప్పారు. దీంతో ప్రజలకు మరింత అందుబాటులో ఇసుక లభ్యమవుతుందన్నారు. ఇప్పటికే రూ. 380 నుంచి ధర తగ్గించి రూ. 350 కు టన్ను ఇసుకను అందిస్తున్నట్లు తెలిపారు. స్టాక్ యార్డ్ లలో ఆలస్యం లేకుండా వాహనాలకు ఇసుకను లోడ్ చేసి పంపేలా చర్యలు చేపట్టామని సీఎంకు వివరించారు. ఇసుక అవసరమైన ప్రజలందరూ కూడా ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సాండ్.ఏపీ. జీవో వి . ఇన్‌ఆన్లైన్ పోర్టల్ లో జనరల్ కన్స్యూమర్ గా ఇసుకను బుక్ చేసుకోవచ్చని, స్థానిక సచివాలయాల్లో కూడా ఇసుకను బుక్ చేసుకోవచ్చని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ప్రజలకు నిబంధనలను సులభతరం చేసి ఇసుకను సరఫరా చేయడంపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎక్కడా ఇసుక కొరత లేకుండా, ఆలస్యం లేకుండా ఇసుకను అందించాలన్నారు. సచివాలయాలు, ఆన్లైన్ పోర్టల్ లో ఇసుక బుక్ చేసుకున్న వారికి స్లాట్ ల వారీగా సమయం కేటాయించి ఎక్కడా ఆలస్యం లేకుండా ఇసుకను పంపిణీ చేయాలని సూచించారు. ఇసుక పంపిణీ విధానం పట్ల ప్రజలందరూ కూడా అభినందించేలా పనిచేయాలని కలెక్టర్లకు సీఎం దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ కార్తీక్, మైన్స్ డిడి శ్రీనివాస్ కుమార్, డిటిసి చందర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ రాజశేఖర్, ఆర్డీవో మలోల తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ని కలిసిన టిడిపి నాయకులు గిరి ధర్ రెడ్డి



నెల్లూరు,మనం న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు.

ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 26 డివిజన్లలో, 18 గ్రామ పంచాయతీలలో ఓవర్ లోడ్ వల్ల కలుగుతున్న ఓల్టేజ్ సమస్యలు, విద్యుత్ అంతరాయాలను అధిగమించేందుకు 5 చోట్ల కొత్త విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణాలకు ,కొత్త 11కే.వి. నెట్వర్క్, ఎల్.టి. లైన్లు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వవలసినదిగా విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కోరారు. నెల్లూరు రూరల్ విద్యుత్ సమస్యలపై సానుకూలంగా స్పందించి, త్వరితిగతిన అనుమతులు ఇస్తామన్న విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు.



## పౌష్టికాహారంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**సిడిపిఓ ఉమామహేశ్వరి**



నాయుడుపేట, సెప్టెంబర్ 19, మనం న్యూస్: తీసుకునే ఆహారంలో పోషక విలువలు కలిగిన ఆహారంపై అవగాహన కలిగి ఉండాలని సిడిపిఓ ఉమామహేశ్వరి అన్నారు. తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని ఎల్ ఏ సాగరం పరిధిలో గురువారం పౌష్టికాహార మాసోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు పోషక విలువల కలిగిన ఆహారం తీసుకోవాలని సూచించారు. ప్రతి మాసంలో పౌష్టికాహారంపై అంగన్వాడి కేంద్రాలలో అవగాహన కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకునే క్రమంలో కలిగే ప్రయోజనాలపై ఆమె వివరించారు. పౌష్టికాహారంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో అవసరమన్నారు. ప్రతి గర్భవతి, బాలింత వ్యక్తిగత పరిశుభ్రత పాటించే దిశగా నడుచుకోవాలన్నారు. పరిశుభ్రంగా ఉంటే అనారోగ్యాలకు అంత దూరంగా ఉండొచ్చు అని ఆమె అభిప్రాయపడ్డారు. అనంతరం గర్భవతులకు, బాలింతలకు వివిధ రకాల అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎస్ కె ఆశాబేగం, అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## సిటీ ప్లానర్ గా బాధ్యతలు చేపట్టిన కృష్ణ కిషోర్



నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): నెల్లూరు నగరపాలక సంస్థ సిటీ ప్లానర్ గా కృష్ణ కిషోర్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడున్న సిటీ ప్లానర్ దేవి కుమారి డిప్యూటేషన్ పై తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ గా బదిలీ అయిన విషయం తెలిసిందే. ఆమె స్థానంలో నెల్లూరు సిటీ ప్లానర్ గా కృష్ణ కిషోర్ ను నియమించారు. దీంతో సిటీ ప్లానర్ గా కృష్ణ కిషోర్ బాధ్యతలు చేపట్టారు. జాయినింగ్ లెటర్ ను నగరపాలక సంస్థ కమిషనర్ మల్లవరపు సూర్య తేజకు అందించారు.

## శ్రీ నారా లోకేష్ ఆరోగ్య రక్ష కరపత్రాన్ని ఆవిష్కరించిన మంత్రి లోకేష్



నెల్లూరు, మనం న్యూస్:ఉండవల్లి నివాసంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఐ.టీ , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో గురువారం టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.శ్రీ నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమం గురించి నారా లోకేష్ కి టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి వివరించారు. శ్రీ నారా లోకేష్ ఆరోగ్య రక్ష కరపత్రాన్ని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆవిష్కరించారు. పై కార్యక్రమంలో శ్రీ నారా లోకేష్ ఆరోగ్య రక్ష కన్వీనర్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, 24వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ అరవ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మంగళగిరిలో మంత్రినీ కలిసిన కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి



కావలి, మనం న్యూస్, సెప్టెంబరు 19: రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడుని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర తో కలిసి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి గురువారం విజయవాడ లోని వారి క్యాంపు కార్యాలయం లో కలిశారు. కావలి నియోజకవర్గంలోని సాగునీటి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొని వెళ్లారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు, తదితరులు పాల్గొన్నారు అని తెలియజేశారు.

## లోకేష్‌తో మాలేపాటి సుబ్బానాయుడు భేటీ



కావలి, మనం న్యూస్, సెప్టెంబరు 19: మంత్రివర్యులు నారా లోకేష్ ని కావలి నియోజకవర్గం టిడిపి మాజీ ఇంఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు భేటీ అయ్యారు. మర్యాదపూర్వకంగా ఉండవల్లి లోని వారి నివాసంలో కలసినట్టు తెలిసింది. రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు తోటి జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర ఉన్నారు. ఈ సందర్భంగా కావలి నియోజకవర్గ పార్టీ స్థితిగతుల గురించి మాలేపాటి సుబ్బానాయుడు లోకేష్ బాబుకి సవివరంగా వివరించారు. సానుకూలంగా స్పందించిన లోకేష్ "అన్నా.. నేను మీకు అండగా ఉంటానని" భరోసా ఇచ్చారు అని, అలాగే పార్టీ కోసం కష్టపడిన సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది అని తెలిపారు. వీరితోపాటు టిడిపి నాయకులు కంచర్ల కృష్ణ, వై.గోపీచంద్, వెంకటేశ్వర్లు ఉన్నారు.

## కావలిలో "ఇది మంచి ప్రభుత్వం" తరలి రండి






కావలి, మనం న్యూస్, సెప్టెంబరు 19: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసి, పాలనా పగ్గాలు చేపట్టి 100 రోజులు అయిన సందర్భంగా కావలి పట్టణంలోని 26వ వార్డులోని సౌత్ జనతా పేట మొదటి లైన్ లో శుక్రవారం జరగనున్నట్లు కావలి ఎమ్మెల్యే కార్యాలయం వర్గాలు గురువారం తెలియజేశారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు 100 రోజులలో జరిగిన పురోగతిని వివరిస్తూ "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం జరుగును అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొంటారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయవలసినదిగా కోరారు.